RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 165, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 25 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-




## అగ్రరాజ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా ముస్లిం దేశాల సమావేశం..

### అమెరికాలో కాశ్మీర్‌పై ముస్లిం దేశాల సమావేశం

ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో భాగంగా న్యూయార్క్‌లో (వోఐసీ ) దేశాలు కాశ్మీర్‌పై చర్చించాయి.

కాశ్మీర్ సమస్య పరిష్కారం కోసం భారతదేశంపై ఒత్తిడి తేవాలని పాకిస్థాన్ కోరింది.

టర్కీ అధ్యక్షుడు కూడా కాశ్మీర్ అంశాన్ని ఐరాసలో లేవనెత్తారు.

జమ్మూ కాశ్మీర్ తమ అంతర్గత విషయమని భారత్ స్పష్టం చేసి, టర్కీ వ్యాఖ్యలను తిరస్కరించింది.

# దేశంలోనే తొలిసారి.. తెలంగాణ ఆర్టీసీలో ఏఐ సేవలు..

- టీజీఎస్ఆర్టీసీ తన 40 వేల మంది ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడానికి (ఏఐ)ని ఉపయోగిస్తోంది.
- ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులను (ఏఐ) ద్వారా ప్లాన్ చేయనున్నారు.
- ఈ ప్రాజెక్ట్ సంస్థ ఉత్పాదకతను, పనితీరును మెరుగుపరుచుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది.




- హన్స ఈక్విటీ పార్టనర్స్ ఎల్ఎల్‌పీ అనే సంస్థ ఈ ప్రాజెక్ట్‌కు సాంకేతిక సహాయం అందిస్తోంది.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగుపరుచుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ మరో గొప్ప అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్? ఇంటెలిజెన్స్?(ఏఐ) ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే మిగతా.. 2లో

## బీహార్‌లో 'సీమాంచల్ న్యాయ యాత్ర' ప్రారంభించిన అసదుద్దీన్ ఒవైసీ.. కాంగ్రెస్ కూటమికి ఆఫర్!



### యాత్ర ద్వారా ఎన్నిక ప్రచారాన్ని ప్రారంభించిన అసదుద్దీన్ మహాఘట్‌బంధన్‌లో చేరడానికి సిద్ధమని తెలిపిన హైదరాబాద్ ఎంపీ కూటమిలో చేరితో తమకు ఆరు సీట్లు ఇవ్వాలని డిమాండ్

మహాఘట్‌బంధన్‌లో చేరడానికి తాను సిద్ధంగా ఉన్నానని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం మిగతా.. 2లో

# 'డిజిటల్ బుక్' ప్రారంభించిన జగన్

## : బాధ్యులను వదిలిపెట్టం అని హెచ్చరిక




- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం తాడేపల్లిలో జరిగింది.
- చంద్రబాబు ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయడంలో విఫలమైందని జగన్ ఆరోపించారు.
- రైతులకు గిట్టుబాటు ధరలు, యూరియా అందుబాటులో లేవని, ప్రభుత్వమే యూరియాను బ్లాక్‌లో అమ్మిస్తోందని విమర్శించారు.
- కొత్త మెడికల్ కాలేజీలను అమ్మేస్తామనే ప్రభుత్వ నిర్ణయాన్ని జగన్ ఖండించారు.
- కేవలం 15 నెలల్లోనే రూ. 2 లక్షల కోట్ల అప్పు చేశారని, ఇసుక, మద్యం అమ్మకాల్లో అవినీతి జరుగుతోందని ఆరోపించారు.
- పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. త్వరలో పార్టీ కమిటీల ఏర్పాటు చేసి, వారికి ఐడీ కార్డులు ఇస్తామని చెప్పారు.
- భవిష్యత్తులో అధికారంలోకి వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సూపర్ సిక్స్ మోసాలు, రైతులు పడుతున్న అవస్థలు, పార్టీ శ్రేణులపై కూటమి సర్కార్ వేధింపులు, మెడికల్ కాలేజీల వ్యవహారం ఇలా పలు అంశాలపై పార్టీ నేతలు, కేడర్‌కు దిశానిర్దేశం చేశారు వైఎస్ జగన్.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రీజనల్ కో-ఆర్డినేటర్లు, మిగతా.. 2లో




## బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు.. పిటిషనర్లపై ఆగ్రహం

- 42 శాతం రిజర్వేషన్లు చట్టవిరుద్ధమంటూ పిటిషన్లు
- పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని ప్రశ్న
- సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికా వార్తలను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టీకరణ




## రాష్ట్ర హోదా కోసం లడక్‌లో నిరసనలు.. బీజేపీ కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు

లెహ్ నగరంలో పెద్ద ఎత్తున రోడ్ల పైకి వచ్చిన ఆందోళనకారులు

పోలీసుల పైకి రాళ్లు రువ్విన నిరసనకారులు

## చిత్తూరులో కొత్త వర్సిటీ.. అసెంబ్లీలో మంత్రి లోకేశ్ హామీ

చిత్తూరులో నూతన విశ్వవిద్యాలయం ఏర్పాటు పరిశీలనలో ఉందన్న మంత్రి

ఎమ్మెల్యే జగన్మోహన్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ సానుకూల నిర్ణయం

తునిలో హైస్కూల్?ను కాలేజీగా మార్చాలని కోరిన ఎమ్మెల్యే దివ్య




అమరావతి: చిత్తూరు జిల్లాలో నూతనంగా ఒక విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## బెంగళూరును వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య... అజీమ్ ప్రేమ్‌జీకి సిద్ధరామయ్య లేఖ



- బెంగళూరు ఔటర్ రింగ్ రోడ్‌పై తీవ్ర ట్రాఫిక్ సమస్య
- విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీకి కర్ణాటక సీఎం సిద్ధరామయ్య లేఖ
- విప్రో క్యాంపస్ మీదుగా వాహనాల రాకపోకలకు అనుమతివ్వాలని వినతి




## వైకుంఠ ద్వార దర్శనం టికెట్లపై టీటీడీ కీలక ప్రకటన

వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల విడుదల వాయిదా

డిసెంబర్ 29, 30, 31 తేదీల టికెట్లపై ప్రభావం

పరిపాలనా కారణాలతోనే ఈ నిర్ణయమన్న టీటీడీ

## దేశంలో వైద్య విద్య విస్తరణ.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

రికార్డు స్థాయిలో వైద్య సీట్ల పెంపు..

వైద్య విద్యార్థులకు మరింత ప్రోత్సాహం

వైద్య విద్య విస్తరణకు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం



కేంద్ర కేబినెట్ 5,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) మరియు 5,023 ఎంబీబీఎస్ సీట్ల పెంపునకు ఆమోదం తెలిపింది.

ఒక్కో కొత్త సీటు ఏర్పాటు కోసం రూ. 1.50 కోట్ల వరకు ఖర్చు చేయనున్నట్లు పేర్కొంది.

ఈ సీట్ల పెంపును సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ దశ-3 కింద అమలు చేయనున్నారు.

కేంద్ర కేబినెట్ దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని విస్తరించే దిశగా మరో ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమా వేశంలో, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ దశ-3 కింద కొత్త వైద్య సీట్ల మంజూరుకు ఆమోదం తెలి పారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వ వైద్య కళా శాలలు, ఆసుపత్రులు, పోస్ట్ గ్రాడ్యు యేట్ ఇనిస్టి ట్యూట్ల లో వైద్య విద్య అవ కాశాలు గణనీయంగా పెరగ నున్నాయి. మిగతా.. 2లో




## వాయుగుండం, భారీ వర్షాలు - ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరిక..!!

తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ తాజా అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాయుగుండం ప్రభావంతో ఈ నెల 26,27 తేదీల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ 25న (గురువారం) ఏర్పడే అల్పపీడనం 26 నాటికి వాయుగుండంగా బలపడి 27న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీరం వద్ద తీరం దాటే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. ఏపీలోని పలు జిల్లాల్లో కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురుస్తా యని.. తెలంగాణ జిల్లాలకు

## రాష్ట్ర హెూదా కోసం లడక్‌లో నిరసనలు..
## బీజేపీ కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు

లడఖ్‌లో రాష్ట్ర హెూదా డిమాండ్‌తో బుధవారం నిరసనలు వెల్లువెత్తాయి. లడఖ్‌కు రాష్ట్ర హెూదా కల్పించాలని డిమాండ్ చేస్తూ లెహ్ నగరంలో భారీ సంఖ్యలో ఆందోళనకారులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. నిరసనలు హింసాత్మకంగా మారడంతో రాళ్లు రువ్వడం జరిగింది, దీంతో పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి, లాఠీఛార్జ్ చేయవలసి వచ్చింది. లెహ్‌లోని బీజేపీ కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిరసనకారులు నిప్పు అంటించారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హెూదా కల్పించే ఆర్టికల్ 370ని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లడక్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఆ తర్వాత నుంచి రాష్ట్ర హెూదా పునరుద్ధరణ కోసం డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర హెూదా, రాజ్యాంగపరమైన భద్రతలు కల్పించాలనే డిమాండ్‌తో ఆందోళనకారులు లెహ్ వీధుల్లోకి వచ్చారు. రాష్ట్ర హెూదా డిమాండ్ నెరవేరే వరకు నిరాహార దీక్ష చేస్తామని లెహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ) ప్రకటించింది. రాష్ట్ర ఏర్పాటు కోసం లెహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10 నుండి నిరాహార దీక్షకు పిలుపునిచ్చింది. ప్రజల డిమాండ్లపై చర్చించేందుకు లడక్ ప్రతినిధులు అక్టోబర్ 6న సమావేశానికి రావాలని కేంద్రం ఆహ్వానించిన నేపథ్యంలో ఈ ఆందోళనలు చోటు చేసుకోవడం గమనార్హం. ఇదిలా ఉండగా, రాష్ట్ర హెూదా కోసం పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ రెండు వారాలుగా నిరసన దీక్ష చేస్తున్నారు. లడక్‌ను ఆరో షెడ్యూల్ కింద చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

## వాయుగుండం, భారీ వర్షాలు
## - ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరిక..!!

మొదటి పేజి తరువాయి

భారీ వర్షం పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. బుధవారం మన్యం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నందున ఎల్లో అలెర్ట్ జారీ చేశామని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. గురువారం శ్రీకాకుళం, పల్నాడు, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూరు గోదావరి, ప్రకాశం, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ , ఈనెల 26 ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నామని వివరించారు. ఈనెల 27న కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని, మత్స్యకారులు వేట నుంచి వెనక్కి రావాలని సూచించారు. కాగా, గడిచిన 24 గంటల్లో రణస్థలంలో 9 సెం.మీ, మెరకముడిదాంలో 7 , చోడవరం, అనకాపల్లి లో 7 సెం.మీటర్ల వర్షం నమోదయ్యిందని వెల్లడించారు. ఇటు తెలంగాణలోనూ భారీ వర్షాల పైన అలర్ట్స్ జారీ అయ్యాయి. ఈనెల 26వ తేదీన ఆదిలాబాద్?, నిర్మల్?, నిజామాబాద్?, ములుగు, వరంగల్?, జయశంకర్? భూపాలపల్లి, హనుమకొండ, సిద్దిపేట, జనగామ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్?, సంగారెడ్డి, మెదక్?, కామారెడ్డి జిల్లాల్లోని పలుచోట్ల 10 నుంచి 20 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు వివరించింది. ఈనెల 27న ఆదిలాబాద్?, కుమురంభీం ఆసిఫాబాద్?, నిర్మల్?, నిజామాబాద్?, వికారాబాద్?, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురవనున్నాయి.

## వైకుంఠ ద్వార దర్శనం
## టికెట్లపై టీటీడీ కీలక ప్రకటన

శ్రీవారి భక్తులకు టీటీడీ ఒక ముఖ్యమైన ప్రకటన జారీ చేసింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన టికెట్ల విడుదలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయంతో డిసెంబర్ నెలలో స్వామివారిని దర్శించుకోవాలనుకునే భక్తులు కొత్త తేదీల కోసం వేచి చూడాల్సి ఉంటుంది. డిసెంబర్ 29, 30, 31 తేదీలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి బ్రేక్ దర్శనం టికెట్ల జారీని నిలిపివేస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. కొన్ని పరిపాలనాపరమైన కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు స్పష్టం చేశారు. టికెట్ల జారీకి సంబంధించిన సవరించిన షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని, భక్తులు ఈ మార్పును గమనించాలని కోరారు. మరోవైపు, తిరుమల కొండపై భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా స్వామివారిని దర్శించుకుంటున్నారు. కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండే అవసరం లేకుండానే దర్శనం సాఫీగా సాగుతోంది. నిన్న (మంగళవారం) ఒక్కరోజే 63,837 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. వీరిలో 20,904 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ. 2.85 కోట్ల ఆదాయం లభించినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

## బెంగళూరును వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య...
## అజీమ్ ప్రేమ్‌జీకి సిద్ధరామయ్య లేఖ

టెక్ హబ్ బెంగళూరును వేధిస్తున్న అతిపెద్ద సమస్యల్లో ట్రాఫిక్ రద్దీ ప్రధానమైనది. ముఖ్యంగా ఐటీ కారిడార్‌గా ఉన్న ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఈ తీవ్రమైన సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా కర్ణాటక ప్రభుత్వం ఒక వినూత్న ప్రతిపాదనతో ముందుకు వచ్చింది. పరిమిత సంఖ్యలో వాహనాలను తమ క్యాంపస్ మీదుగా వెళ్లేందుకు అనుమతించాలని కోరుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రముఖ ఐటీ సంస్థ విప్రో వ్యవస్థాపక ఛైర్మన్ అజీమ్ ప్రేమ్‌జీకి లేఖ రాశారు. బెంగళూరు నగరంలో, ప్రత్యేకించి ఔటర్ రింగ్ రోడ్‌లోని ఇబ్లూర్ జంక్షన్ వద్ద పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ రద్దీ భరించలేని విధంగా ఉంటోందని సిద్ధరామయ్య తన లేఖలో పేర్కొన్నారు. ఈ రద్దీ ప్రజల ప్రయాణ సమయాన్ని పెంచడమే కాకుండా, ఉత్పాదకతపై, జీవన నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధికి, సామాజిక ప్రగతికి విప్రో అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సమస్యను అధిగమించేందుకు విప్రో సహకారం అవసరమని సీఎం కోరారు. "అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పరస్పర అంగీకారంతో కూడిన నిబంధనలకు లోబడి, విప్రో క్యాంపస్ ద్వారా పరిమిత వాహన రాకపోకలను అనుమతించే అవకాశాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. ట్రాఫిక్ నిపుణుల ప్రాథమిక అంచనాల ప్రకారం, ఈ చర్యతో ఓఆర్ఆర్‌పై పీక్ అవర్స్‌లో రద్దీ దాదాపు 30 శాతం తగ్గే అవకాశం ఉంది" అని సెప్టెంబర్ 19న రాసిన లేఖలో సిద్ధరామయ్య వివరించారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించి, పరస్పర ఆమోదయోగ్యమైన ప్రణాళికను రూపొందించేందుకు తమ అధికారులతో సమావేశం కావాలని విప్రో బృందాన్ని సీఎం కోరారు. ఈ నిర్ణయం ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించి, బెంగళూరును మరింత నివాసయోగ్యమైన నగరంగా మార్చడానికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల ఓఆర్ఆర్‌లోని మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ సమస్యల కారణంగా 'బ్లాక్‌బక్' అనే సంస్థ తమ కార్యాలయాన్ని బెంగళూరు నుంచి తరలిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్, బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా వంటి ప్రముఖులు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.

## బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను
## కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు.. పిటిషనర్లపై ఆగ్రహం

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. పత్రికల్లో ప్రచురితమైన కథనాల ఆధారంగా పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చట్టవిరుద్ధమని ఆరోపిస్తూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన మాధవరెడ్డి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరుకు చెందిన జలపల్లి మల్లవ్వలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, ఆ మేరకు ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని వారు కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, పిటిషన్ వేయడానికి గల ఆధారాలేమిటని ప్రశ్నించింది. పిటిషనర్ అర్హతను కూడా ప్రశ్నించింది. కేవలం మీడియా వార్తల ఆధారంగా పిటిషన్లు వేయడం సరికాదని పేర్కొంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికా వార్తలను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించడంతో పాటు, అదే సమయంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్లు ఆరోపించారు. దీని ద్వారా ఎన్నికల ప్రక్రియను, స్ఫూర్తిని దెబ్బతీసేలా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని వారు వాదించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 50 శాతం పరిమితిని దాటుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని వారు పేర్కొన్నారు. కావున, పాత విధానంలోనే ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు.

## హైకోర్టులో జగన్ పిటిషన్..
## అయ్యన్న, పయ్యావులకు నోటీసులు

అయ్యన్నపాత్రుడితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విచారణ సందర్భంగా, ప్రతివాదుల జాబితాలో ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ కార్యదర్శి ప్రసన్నకుమార్‌కు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై తదుపరి విచారణను అక్టోబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. కాగా, గతంలో జగన్ దాఖలు చేసిన మరో పిటిషన్‌ను కూడా ఈ కేసుతో కలిపి విచారించాలని న్యాయస్థానం ఆదేశించడం గమనార్హం. అసెంబ్లీలో తమ పార్టీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని కోరుతూ జగన్ తొలుత స్పీకర్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. అయితే, ఆ లేఖపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇస్తూ ఆ అభ్యర్థనను తిరస్కరించారు. "ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదాను తాము ఎలా కల్పిస్తాం?" అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ, అసెంబ్లీ నిబంధనలు ఇందుకు అంగీకరించవని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ ఇచ్చిన ఈ రూలింగ్‌ను సవాల్ చేస్తూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హెూదా కల్పించేలా స్పీకర్‌ను ఆదేశించాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. దీనిపై ఇవాళ విచారణ చేపట్టిన హైకోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేయడంతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది.

# 'డిజిటల్ బుక్' ప్రారంభించిన జగన్




మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పీఏసీ మెంబర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, రాష్ట్ర కార్యదర్శులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు జగన్.. చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందన్న ఆయన.. సంపద సృష్టిస్తానని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఇస్తానని చంద్రబాబు అన్నారు.. విద్య, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్ అన్నింటా తిరోగమనమే. కేవలం 15 నెలల్లోనే ఈ ప్రభుత్వం ప్రజల్లో అంత వ్యతిరేకత మూట గట్టుకుంది.. ఎన్నికల్లో సూపర్ సిక్స్‌పై పేపర్లే ఇచ్చిన ప్రకటనను ఇప్పుడు మార్చేశారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పెన్షన్ ఎత్తివేశారు. అట్టర్ ఫ్లాప్ అయిన సూపర్ సిక్స్‌పై బలవంతపు విజయోత్సవాలు చేస్తున్నారు. ఈ స్థాయిలో మోసం చేసే వారు ప్రపంచంలోనే ఎవరూ ఉండరు అని విరుచుకుపడ్డారు. చంద్రబాబు హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు జగన్.. ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదు. యూరియా దొరకడం లేదు. 5 ఏళ్ల వైయస్సార్‌సీపీ పాలనలో ఇలాంటి పరిస్థితులు లేవన్నారు.. ప్రభుత్వమే దళారులతో చేతులు కలిపి, యూరియా పక్కదోవపట్టిస్తోంది. బ్లాక్‌లో యూరియాను రూ.300 ఎక్కువకు అమ్ముతున్నారు. బియ్యాన్ని ఇథనాల్ తయారీకే వాడాలని చెప్తున్నాడు. దీని అర్థం ధాన్యానికి ఇక ధరలు రావని చంద్రబాబు చెప్పకనే చెప్తున్నాడని దుయ్యబట్టారు.. మిగిలిన పంటలకు కూడా గిట్టుబాటు ధరలు రావడంలేదు. వైయస్సార్‌సీపీ హయాంలో ధరల స్థిరీకరణకు రూ.7,800 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు.. ఫీజురియింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు పేరుకుపోయాయి. ఆరోగ్యశ్రీని నాశనం చేశారు. ఏకంగా రూ.3500 కోట్లు బకాయి పెట్టారు.. ఆరోగ్య ఆసరా లేనే లేదన్నారు.. అయితే, మన ప్రభుత్వంలో ఏటా రూ.450 కోట్లు ఖర్చు పెట్టాం.. కానీ, ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇప్పుడు కొత్త మెడికల్ కాలేజీలు అమ్ముతామంటున్నాడు. బుద్ధి ఉన్న వాడెవడైనా ప్రభుత్వ మెడికల్ కాలేజీ అమ్ముతాడా? ఎక్కడైనా ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులు నడుపుతుంది?.. ప్రభుత్వం ఆ పని చేయకపోతే, ప్రైవేటు రంగం నుంచి సామాన్యులకు ఆ సేవలు అందవు. వారికి ఎదురు ఉండదు.. ఏదీ కూడా ప్రైవేటు రంగం నుంచి పేదలకు అందదు. దానికి చెక్ పెట్టడం కోసమే, ప్రభుత్వం వాటిని స్వయంగా నడుపుతుంది.. ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. ఒక మెడికల్ కాలేజీ వస్తే, అక్కడ ఒక సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి వస్తుంది.. వైద్య నిపుణులు, నర్సులు వస్తారు.. అందరి సేవలు అందుతాయి. ప్రైవేటు ఆస్పత్రుల దోపిడి అరి కట్టాలంటే.. అవి అవసరం. ఇంకా మెడికల్ సీట్లు. పేదలకు కూడా ఉచితంగా సీట్లు దొరుకుతాయి. దీని వల్ల మెడికల్ సీట్లు పెరుగుతాయి. డాక్టర్లు ప్రతి చోటా అందుబాటులో ఉంటారని వెల్లడించారు జగన్. అమరావతిలో కనీస సదుపాయాలకే రెండు లక్షల కోట్లు పెట్టడతామంటున్నారు.. కానీ, మెడికల్ కాలేజీలకు రూ.5వేల కోట్లు పెట్టలేమంటూ అమ్మేస్తున్నారు అని విమర్శించారు జగన్.. ప్రభుత్వ లెక్కల ప్రకారమే అమరావతిలో మొదటి దశ నిర్మాణాల కోసం లక్ష కోట్లు కావాలి.. గతంలో చంద్రబాబు దాదాపు రూ.5 వేల కోట్లు ఖర్చు చేయగా, మిగిలిన రూ.95 వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు? అని ప్రశ్నించారు. ప్రస్తుతం అమరావతి 50 వేల ఎకరాల్లో ఉంటే, మరో 50 వేల ఎకరాలు కావాలట? మెడికల్ కాలేజీల కోసం రూ.5 వేల కోట్లు పెట్టరట.. కానీ, అమరావతిలో లక్ష కోట్లు పెడుతున్నారని విమర్శించారు.. మద్యం, ఇసుక, మట్టి, క్వార్ట్జ్, సిలికా.. దేన్నీ వదలడం లేదు. అన్నీ దోచేస్తున్నారు. కరెంట్‌ను యూనిట్ రూ.4.50 కి కొనేందుకు పీపీఏలు చేస్తున్నారు. దోపిడీ వల్ల ఖజానాకు ఆదాయం రావడం లేదు. మొత్తం వారి జేబుల్లోకి పోతోందని ఆరోపించారు. మన హయాంలో ఇసుక అమ్మకాల ద్వారా ఏటా రూ.750 కోట్లు రాగా, ఇప్పుడు ఒక్క పైసా రావడంలేదన్న జగన్.. 15 నెలల్లో రూ.2 లక్షల కోట్ల అప్పు చేశారు.. మనం 5 ఏళ్లలో చేసిన అప్పులో 15 నెలల్లోనే 58 శాతం చేశారు.. అందుకే చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు.. చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లలేదు. సజావుగా ఎన్నికలు జరిగితే, ఆయనకు డిపాజిట్లు రావు.. ఆ విషయం ఆయనకు తెలుసు. అందుకే ఎన్నికలు సజావుగా జరిగేలా చూడడు. కాబట్టి, మీరు గట్టిగా నిలబడాలి. పోరాడాలని పిలుపునిచ్చారు.. మనం పార్టీ పెట్టి 14 ఏళ్లు.. మనం ఇంత బలంగా ఉండడానికి కారణం వైయస్సార్‌సీపీ ఫ్యామిలీ.. ప్రతి కార్యకర్త పార్టీని భుజాన వేసుకున్నాడు అని తెలిపారు జగన్.. మొన్న ఎన్నికల్లో అందరూ ఒకవైపు. మనం ఒక్కరమే ఒకవైపు.. అయినా 40 శాతం ఓట్లు సాధించాం. అందుకు మన కార్యకర్తలే కారణం. డిసెంబర్ 15 కల్లా అన్ని కమిటీల ఏర్పాటు పూర్తికావాలి.. సంక్రాంతి నాటికి వారికి ఐడీ కార్డులు ఇస్తాం..

రేపు ప్రభుత్వం రాగానే వారికి మంచి చేస్తాం.. వారి ద్వారా ప్రజలకు మంచి చేస్తాం.. మనం అధికారంలోకి వస్తే, వారి ద్వారా ప్రభుత్వాన్ని నడిపిస్తాను.. ప్రతి పథకాన్ని వారి ద్వారా నడుపుతాం.. విద్యార్థి, మహిళ, యువత, ఎస్సీ, రైతు.. ఇలా ఏడు విభాగాలు గ్రామస్థాయిలో ఏర్పాటు కావాలన్నారు జగన్.. ఇక, రాష్ట్రంలో అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలబడడం కోసం డిజిటల్ బుక్ తీసుకొచ్చాం.. ఒక పోర్టల్ అయితే, రెండోది ఐవీఆర్ఎస్ విధానం. **digitalbook.weysrcp.com** లో ఫిర్యాదు చేయవచ్చు.. 040-49171718 నంబర్‌కు ఐవీఆర్ఎస్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు జగన్.. అన్యాయానికి గురైనవారు ఫిర్యాదు చేయవచ్చు. రేపు మనం అధికారంలోకి రాగానే, బాధ్యులు ఎక్కడున్నా వదిలిపెట్టం. సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్ అయినా వదిలిపెట్టం.. పిలిపిస్తాం.. చట్టం ముందు నిలబెడతాం.

## చిత్తూరులో కొత్త వర్సిటీ.. అసెంబ్లీలో మంత్రి లోకేశ్ హామీ

మొదటి పేజి తరువాయి

బుధవారం శాసనసభ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ రావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. గతేడాది నవంబరులోనే ఈ విషయంపై ఎమ్మెల్యే జగన్మోహన్ ప్రభుత్వానికి లేఖ రాసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా విభజన అనంతరం, ప్రస్తుతం జిల్లా పరిధిలో ప్రభుత్వ రంగంలో ద్రవిడియన్ విశ్వవిద్యాలయం, ప్రైవేటు రంగంలో అపోలో విశ్వవిద్యాలయం ఉన్నాయని తెలిపారు. అయితే, ప్రతి జిల్లాలోనూ కచ్చితంగా ఒక ప్రభుత్వ లేదా ప్రైవేటు వర్సిటీ ఉండాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన అని లోకేశ్ పేర్కొన్నారు. ద్రవిడియన్ వర్సిటీ కేవలం భాషా పరమైనది కావడంతో అందరం కలిసికట్టుగా పనిచేసి చిత్తూరులో మరో యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో తుని ఎమ్మెల్యే యనమల దివ్య తన నియోజకవర్గంలోని తొండంగి మండలం, రావికంపాడులో ఉన్న ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్?గ్రేడ్ చేయాలని సభలో కోరారు. దీనిపై మంత్రి లోకేశ్ సానుకూలంగా స్పందించారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'హైస్కూల్ ప్లస్' విధానం వల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నిర్వీర్యమయ్యాయని లోకేశ్ ఆరోపించారు. ఈ విధానంతో సబ్జెక్టు టీచర్ల కొరత ఏర్పడిందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ విధానాన్ని ప్రక్షాళన చేసిందని, ఫలితంగా ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్లు 40 శాతం పెరిగాయని వివరించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దుతామని లోకేశ్ భరోసా ఇచ్చారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు, పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా అందిస్తున్నామని తెలిపారు. మండలానికి ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, రాబోయే రెండేళ్లలో దీన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. తుని ఎమ్మెల్యే విజ్ఞప్తిపై పూర్తి వివరాలు తెప్పించుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన సభకు హామీ ఇచ్చారు.

## బీహార్‌లో 'సీమాంచల్ న్యాయ యాత్ర'
## ప్రారంభించిన అసదుద్దీన్ ఒవైసీ.. కాంగ్రెస్ కూటమికి ఆఫర్!

మొదటి పేజి తరువాయి

ఆయన 'సీమాంచల్ న్యాయ యాత్ర' ద్వారా తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాఘట్‌బంధన్‌లో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. తమకు ఆరు సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన తన యాత్రను కిషన్‌గంజ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాము కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు బీహార్ రాష్ట్ర మజ్లిస్ పార్టీ నేత అఖ్తరుల్ ఇమాన్ ప్రతిపక్ష నాయకుడికి లేఖ రాశారని వెల్లడించారు. మహాఘట్‌బంధన్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నామని మీడియా ద్వారా కూడా స్పష్టం చేస్తున్నామని ఆయన అన్నారు. తమకు ఆరు సీట్లు కేటాయించాలని అఖ్తరుల్ కోరారని తెలిపారు. ఇప్పుడు నిర్ణయం మహాఘట్‌బంధన్ చేతిలోనే ఉందని అసదుద్దీన్ అన్నారు. తమ ప్రతిపాదనను వారు అంగీకరించని పక్షంలో బీజేపీని ఎవరు గెలిపించాలనుకుంటున్నరో ప్రజలకు అవగతమవుతుందని అభిప్రాయపడ్డారు. అంతిమ నిర్ణయం బీహార్ ప్రజలదేనని ఆయన అన్నారు. భవిష్యత్తులో తమను ఎవరూ నిందించకుండా, బీజేపీని ఓడించేందుకు ప్రతిపక్ష కూటమితో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తేల్చి చెప్పారు.

## అగ్రరాజ్యంలో భారత్‌కు
## వ్యతిరేకంగా ముస్లిం దేశాల సమావేశం..

మొదటి పేజి తరువాయి

: ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల సందర్భంగా అగ్రరాజ్యం అమెరికాలోని న్యూయార్క్‌లో కాశ్మీర్‌పై ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ కాంటాక్ట్ గ్రూప్ సమావేశమైంది. ఈ సమావేశంలో అజర్‌బైజాన్, పాకిస్థాన్, టర్కీ, సౌదీ అరేబియా, నైజర్ దేశాల విదేశాంగ మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సమావేశానికి (వోఐసీ ) సెక్రటరీ జనరల్ హిస్సేన్ బ్రహ్మీమ్ తహా అధ్యక్షత వహించారు. ఇందులో కాశ్మీరీ ప్రతినిధి బృందం కూడా పాల్గొన్నారు. భారత్‌లోని జమ్మూ కాశ్మీర్‌లో రాజకీయ, భద్రతా పరిస్థితిని వారి సమావేశంలో సమీక్షించినట్లు సమాచారం. కాశ్మీర్ అంశంపై ఈ దేశాల వాదన ఏంటి, ఈ సమావేశంపై భారత్ స్పందన ఏంటి అనేది ఈ స్టోరీలో చూద్దాం..

### సమావేశంలో కాశ్మీర్ అంశంపై చర్చ..

పాకిస్థాన్ ప్రధానమంత్రి విదేశాంగ శాఖ ప్రత్యేక సహాయకుడు తారిఖ్ ఫతేమి మాట్లాడుతూ.. దక్షిణాసియాలో శాశ్వత శాంతి కాశ్మీర్ వివాద పరిష్కారంతో ముడిపడి ఉందని అన్నారు. వెంటనే రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతదేశంపై నిర్మాణాత్మక ఒత్తిడి తీసుకురావాలని ఆయన (వోఐసీ )ని కోరారు. భారతదేశం, పాకిస్థాన్ మధ్య ఇటీవల జరిగిన కాల్పుల విరమణను (వోఐసీ ) స్వాగతించింది. కాశ్మీర్ సమస్య పరిష్కారం లేకుండా ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి కష్టమని ఇటీవలి సంఘటనలు చూపిస్తున్నాయని సంస్థ పేర్కొంది. ప్రాంతీయ నాయకుల రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఈ ప్రాంతంలో శాంతి ప్రయత్నాలను దెబ్బతీస్తుందని సమావేశం వాళ్లు అన్నారు. సమావేశంలో (వోఐసీ ) రాజకీయ కార్యకర్తలు, మానవ హక్కుల పరిరక్షకులను పెద్ద ఎత్తున అరెస్టు చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. శ్రీనగర్‌లోని జామియా మసీదు, ఈద్గా వద్ద మతపరమైన సమావేశాలపై విధించిన ఆంక్షలను అన్యాయమని ఖండించింది.

### టర్కీ అధ్యక్షుడికి భారత్ కౌంటర్..

న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం వేదిక నుంచి టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ మరోసారి జమ్మూ కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. భారతదేశం %-% పాకిస్థాన్ మధ్య చర్చల ద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. కాశ్మీర్‌లోని ముస్లిం సోదర సోదరీమణుల కోసం, ఈ సమస్యను (యుఎన్) భద్రతా మండలి సహాయంతో పరిష్కరించాలని అన్నారు. ఆయన గతంలో కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను భారతదేశం తిరస్కరించింది. జమ్మూ కాశ్మీర్ అనేది భారత అంతర్గత విషయం అని ఇండియా పేర్కొంది.

## దేశంలో వైద్య విద్య విస్తరణ.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి

ఈ చర్య దేశ వ్యాప్తంగా వైద్య సేవలను మెరుగు పరచడంతో పాటు, యువ వైద్యుల సంఖ్యను పెంచడానికి దోహదపడనుంది. ఈ కేబినెట్ నిర్ణయం ద్వారా 5,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) సీట్లు మరియు 5,023 ఎంబీబీఎస్ సీట్లు పెరగనున్నాయి. ఈ కొత్త సీట్ల ఏర్పాటు వల్ల వైద్య విద్యలో అవకాశాలు విస్తరించడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో నైపుణ్యం కలిగిన వైద్యుల లభ్యత కూడా పెరుగుతుంది. ఈ పెరిగిన సీట్లు దేశంలోని వివిధ ప్రాంతాల్లోని వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో అమలు చేయబడతాయి, తద్వారా వైద్య విద్యకు సమాన అవకాశాలు కల్పించబడతాయి. ఈ పథకం కింద ఒక్కో సీటు ఏర్పాటుకు రూ.1.50 కోట్ల వరకు ఖర్చు చేయడానికి కేంద్ర కేబినెట్ అనుమతించింది. ఈ నిధులు వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక సాంకేతికత అందుబాటు, మరియు బోధనా సిబ్బంది నియామకంలో ఉపయోగించబడతాయి. ఈ ఆర్థిక మద్దతు ద్వారా వైద్య విద్య సంస్థలు అత్యాధునిక సౌకర్యాలతో విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించగలవు. ఈ నిర్ణయం దేశంలో వైద్య విద్యను మరింత బలోపేతం చేయడంతో పాటు, ఆరోగ్య రంగంలో నాణ్యమైన సేవలను అందించేందుకు దోహదపడుతుంది. వైద్య సీట్ల పెంపు వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య సేవల లభ్యత మెరుగుపడనుంది. ఈ చర్య ప్రభుత్వం యొక్క 'ఆరోగ్య భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఉండి, దేశ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

## దేశంలోనే తొలిసారి..
## తెలంగాణ ఆర్టీసీలో ఏఐ సేవలు..

మొదటి పేజి తరువాయి




ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం. దేశంలోనే తొలిసారిగా ఏఐ వినియోగించిన ప్రజా రవాణా సంస్థగా టీజీఎస్ఆర్టీసీ నిలిచింది. ఏఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ పార్టనర్స్ ఎల్ ఎల్ పీ అనే సంస్థ టీజీఎస్ఆర్టీసీకి తోడ్పాటును అందిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోంది. సంస్థలో ఏఐ వినియోగం కోసం ఒక ప్రత్యేక టీంను యాజమాన్యం ఏర్పాటు చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి.. ఆ టీంలో ప్రాధాన్యం ఇచ్చింది. ఏఐ వాడకంపై ఆ టీంకు హన్స ఈక్విటీ పార్ట్‌నర్స్ శిక్షణ ఇస్తోంది. ఏఐ ప్రాజెక్టులో భాగంగా మొదటగా 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిన ఏఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్ట్ గా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. త్వరలోనే ఏఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ప్లాన్ చేస్తోంది. అంతేకాదు, రోజు, తిథి, పండుగులు, వారాల్లో ఏఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి.. ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు చేయనుంది. టీజీఎస్ఆర్టీసీలో ఏఐ ప్రాజెక్ట్ అమలు తీరు గురించి హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇటీవల రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆధునిక రవాణా అవసరాలకు అనుగుణంగా, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంస్థను ఆర్థికంగా, సాంకేతికంగా బలోపేతం చేయడం కోసం 2021 నుంచే అమలు చేస్తున్న స్ట్రాటజిక్ డిప్లాయ్‌మెంట్ ప్లాన్ (ఎస్డీపీ) కీలక పాత్ర పోషిస్తున్నదని మంత్రి గారి దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. ప్రతి నెలా ఎస్‌డీపీ సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, స్వల్పకాలిక - దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి అమలులో సంస్థ చురుకైన చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. తమ పనితీరు మెరుగుపరచుకోవడానికి ఏఐని వినియోగించుకోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆర్టీసీ ఉన్నతాధికారుల కృషిని అభినందించారు. ప్రపంచంలో ప్రస్తుతం ఏఐ ప్రభావితం చేయని రంగమే లేదని, రవాణా వ్యవస్థలో మార్పులను గుర్తించి.. ప్రజల రవాణా అవసరా లకు అనుగుణంగా ఏఐని వినియోగించుకోవాలని భావించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ ఏఐ ప్రాజెక్ట్ అమలుకు సమష్టిగా పనిచేసి.. ఆర్టీసీ మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయా లని సూచించారు. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా పనిచేస్తూ 2021 నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సి బిలిటీ(సీఎస్ఆర్) కింద ఎస్‌డీపీ అమలు, ఏఐ ప్రాజెక్ట్ రూపకల్పనలో విశేషంగా తోడ్పడిన హన్స ఈక్విటీ పార్ట్నర్స్ ఎల్ఎల్‌పీకి చెందిన త్రినాధబాబు, సునీల్ రేగుళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ప్రత్యే కంగా అభినందించి, సన్మానించారు. సంస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేయ డం కోసమే ఏఐ ప్రాజెక్టను అమలు చేస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఏఐ విని యోగం వల్ల సేవల్లో మరింతవేగం, కచ్చితత్వం, స్పష్టత ఉంటుందని ఆయన వివరించారు. ప్రయాణికుల అవ సరా లు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి స్మార్ట్ షెడ్యూలింగ్ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా రవాణా రంగం లో సాంకేతికతను వినియోగించి దేశంలోనే తొలి మోడల్‌గా టీజీఎస్ఆర్టీసీ నిలవడం గర్వకారణమని అన్నారు.

## లంకపల్లి వాసుకి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన మానస నాని



నేటి శుభోదయ దినపత్రిక పెనుబల్లి ప్రతినిధి. పాలకుర్తి. సెప్టెంబర్ 24.: పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన కుంభగిరి ఏసుదాసు కి. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన. కాంగ్రెస్ యువ నాయకులు. మానస నాని. దీనికి సహకరించిన పొంగిలేటి. మువ్వకి. ఏసుదాసు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## బీసీల అభ్యున్నతికి ఆ మరణ నిరాహార దీక్ష పోస్టర్ను. అవిష్కరించిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి. సెప్టెంబర్ 24.: తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తల్లాడ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోగుల రాఘవ ఆధ్వర్యంలో తల్లాడ మండల బిసి యొక్క సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు. నారాయణ. వర పు. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది



అనంతరం తల్లాడ మండల బిసి నాయకులు ఈనెల 26వ తేదీన ఖమ్మం కలెక్టర్ ఆఫీసు నందు ధర్నా చౌక్ లో బీసీల సంక్షేమం కోసం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ అమరణ నిరాహార దీక్ష. చేపడుతున్నారని భవిష్యత్ తరాలలో బీసీలకు అధిక ప్రధాన్యత కోసమే అని బీసీలుగా పడ్డ అవమానాలు భవిష్యత్ తరాల కోసం బీసీలు ఎవరు ఇబ్బంది పడకూడదని విద్య ఉద్యోగాల్లో పాటు రాజకీయాల్లో కూడా బీసీలు యొక్క నాయకత్వాన్ని పెంచాలని ఇది పార్టీ తీరతంగా బీసీ సమాజాన్ని ఏకం చేయడం కోసం చేస్తున్న దీక్ష అని దానికి తల్లాడ పట్టణం నుంచి తల్లాడ మండలంలో 27 గ్రామ పంచాయతీల నుంచి ఖమ్మంలో జరిగే దీక్షను ప్రతి ఒక్కరూ దగ్గరుండి విజయవంతం చేయాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు చెప్పడం జరిగింది బీసీ రిజర్వేషన్లను సాధించేవరకు అందరూ ఎగతాటి మీద నిలవాలని కోరారు అనంతరం మండలం బీసీ నాయకులతో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణపు వరపు. శ్రీనివాస్ పోస్టర్ను విడుదల చేశారు మండల బీసీ నాయకులు తల్లాడ మండలం నుంచి 400 మంది బీసీ నాయకులు ఈ కార్యక్రమానికి బయలుదేరుతారని చెప్పడం జరిగింది 26 తారీఖున ఉదయం 10 గంటలకు నుంచితల్లాడ రింగ్ రోడ్డు ప్రాంతం నుంచి సత్తుపల్లి నియోజకవర్గం లో ఐదు మండలాల బిజీ నాయకులు అందరూ చేసుకుని భారీ ర్యాలీతో పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీను ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ చిన్న శెట్టి శ్రీకాంత్ కటికి ప్రసాద్ షేక్ మీర్జా బీసీ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

## క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం








వైరా.సెప్టెంబర్ 24 నేటి శుభోదయ: స్థానిక ఠాగూర్ వారి ఎస్ ఆర్ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలోజాతీయ సేవా పథక దినోత్సవ వేడుక జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా దృక్పథం, శాస్త్రీయ దృక్పథం, అలవర్చుకుని నవ సమాజ నిర్మాణం కోసం తమ వంతు కృషి చేయాలని, తమదైన శైలిలో విలక్షణమైన పద్ధతిలో సమాజ అభివృద్ధికి, శ్రేయస్సుకు తోడ్పడాలని, మహనీయుల స్ఫూర్తి తో ముందుకు సాగాలని మీరు చదివే చదువును పరోక్షంగా సమాజ సేవలో ప్రతిఫలింపజేయాలని పేర్కొన్నారు. జాతీయ సేవా పథక చిహ్నంలో నీ రంగులను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, పాటలు మొదలైన అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారావు, మణిదీ, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో బతుకమ్మ శోభ



వైరా సెప్టెంబర్ 24 నేటి శుభోదయ: వైరా నియోజకవర్గ పరిధిలోని వాణి వివేకానందవిద్యాలయంప్రాంగణం బతుకమ్మ శోభతో కళకళలాడింది. దుర్గానవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కళాయాజమాన్యం విద్యార్థులు కలిసి ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు రంగుల ముగ్గులతోపాటు ఆవరణ అందంగాఅలంకరించారు. తంగేడు,బంతి,గునుగు, మందార వంటి వివిధ రకాలపూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగాపేర్చారు.సంప్రదాయ దుస్తులు ధరించినబాలికలు బతుకమ్మల చుట్టూతిరుగుతూ, లయ బద్ధంగాపాటలుపాడుతున్నత్యాలుచేశారుఆధ్యాత్మికతుచూపరులనుఎంతగానో ఆకట్టు కున్నాయి పాఠశాల ఉపాధ్యాయులుతెలంగాణసంస్కృతి,సంప్రదాయాలలోబతుకమ్మపండుగ, అలాగే నవరాత్రి, దసరా ఉత్సవాల



విశేషాలనువిద్యార్థులకు వివరించారు ఈ బతుకమ్మల స్ఫూర్తిగా 'ఆడుతూపాడుతూ ఊరేగింపు గా బతుకమ్మలతో వైరా చెరువు లో నిమజ్జనం చేశారు ఈ వేడుకలద్వారా విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను పరిచయంచేయడమే కాకుండా, వాటి పట్లగౌరవాన్ని పెంచడం తమ లక్ష్యమనిపాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్బండారు కోటేశ్వరరావు డైరెక్టర్ వాణి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు




వైరా సెప్టెంబర్ 24 నేటి శుభోదయ: వైరా శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రు లలో మూడు రోజు అన్నపూర్ణ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా భక్తులు బుధవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు నవరాత్రుల కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ప్రతి ఏడాది ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరగటం ఆ నవాయితీ అందులో భాగంగా భక్తులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ప్రతిరోజు రామాలయంలో శ్రీ వాసవి నటరాజ భక్త బృందం నూతన అన్నపూర్ణ వారిచే శ్రీ లలితా విష్ణు సహస్రనామం ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసిన సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి డాక్టర్ మట్ట రాగమయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్.







నేటి శుభోదయ దినపత్రిక. సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి. సెప్టెంబర్ 24.: కిష్టారం ఓసి లో. 2024-25 ఆర్థిక సంవత్సరం సింగరేణి లాభాల్లో సింగరేణి కార్మికులకు లాభాలు ప్రకటించి దసరా పండుగ సందర్భంగా బోనస్ అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి శ్రీబట్టి విక్రమార్క. మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు. శ్రీ పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి మరియు రాష్ట్ర మంత్రివర్యులు అందరికీ మరియు సింగరేణి ఉన్నత అధికారులకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు.పిఓ. కాంగ్రెస్ నాయకులు తో కలిసి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి. దయానంద్ విజయకుమార్.

## మోడల్ గ్రామస్తులకు మొండిచేయి

### మంద సైదులు - సిపిఎం మధిర మండల కార్యదర్శి




రాథోడ్, మధిర, నేటి శుభోదయ సెప్టెంబర్ 24 :: మధిర మండలం చిలుకూరు గ్రామం మోడల్ విలేజ్ గా ఎంపిక అయినందుకు గ్రామస్తులంతా సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ఇల్లు ఇస్తామని, పెన్షన్ లు ఇస్తామని మండలంలోని ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు ప్రత్యేకమైన శ్రద్ధతో చిలుకూరు గ్రామపంచాయతీ ని అభివృద్ధి చేస్తారని హామీలు గుప్పించారు. మోడల్ గ్రామంలో అర్హులందరికీ ఇల్లు ఇవ్వాల్సి ఉండగా రాజకీయ కక్షల కారణంగా కేవలం 37 మంది అర్హులు లిస్టు వచ్చింది 37 మందిలో కేవలం 31 మందికి మాత్రమే ఇల్లు వచ్చిన విషయం



తెలిసింది. మిగతా ఆరుగురికి ఇల్లు వచ్చిన సంగతి కూడా తెలియదు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చిలుకూరు గ్రామంలో సర్వే నిర్వహించగా 34 మంది తమకు ఇల్లు అవసరం ఉందని తెలియజేశారు. మరో ఆరుగురికి తమకు ఇల్లు వచ్చిన సంగతి తెలియదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామంలో ఇల్లు పొందటానికి అర్హత కలిగిన వారి లిస్ట్ను ఎల్ 1 మరియు ఇల్లు మంజూరి వారి అయిన లిస్టును పంచాయతీ కార్యాలయంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలి. కానీ ఎక్కడ ఆ లిస్ట్ బహిరంగపరచలేదు. ఈరోజు గ్రామపంచాయతీ కార్యాలయం లో సుమారు 19 మంది గ్రామస్తులు తమకు ఇల్లు కావాలని పంచాయతీ కార్యదర్శి గారికి వ్యక్తిగత దరఖాస్తులు సమర్పించి పంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అన్ని అర్హతలు కలిగి ఉన్నప్పటికీ మాకు ఇల్లు ఎందుకు రాలేదని? పంచాయితీ కార్యదర్శి ప్రశ్నించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చిలుకూరు గ్రామ ప్రజలందరికీ ఇల్లు ఇప్పించే అవకాశం ఉన్నప్పటికీ అర్హులకు మొండిచేయి చూపిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ అధికారులు మండల పరిషత్ అధికారులు నిర్లక్ష్యం వహించి చిలుకూరు గ్రామంలోని లబ్ధిదారులకు తీవ్రమైన అన్యాయం చేశారని అన్నారు. గ్రామపంచాయతీలు లబ్ధిదారులు అందరి పేర్లను అర్హులుగా తీర్మానించి పంపించినట్లయితే సరైన విచారణ జరిపి లబ్ధిదారులందరిని ఎంపిక చేసినట్లయితే ఈరోజు ఇంతమంది లబ్ధిదారులకు అన్యాయం జరిగేది కాదు. అధికారులు చేసిన నిర్లక్ష్యపు పని కారణంగా చిలుకూరు గ్రామంలో 34 మంది పేదలకు ఇల్లు రాకుండా అన్యాయం జరిగిందని అన్నారు. అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారి పని చేయడం వదిలేసి ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్నారు కాబట్టి ప్రజల కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఓట్ల శంకర్రావు చిలుకూరు గ్రామ కార్యదర్శి తొర్లికొండ రామకృష్ణ మండల నాయకులు బాజినేని వెంకట నరసయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అంగడాల అమరయ్య బడిత్య లాలు కే లక్ష్మణరావు మరియు చిలుకూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ డాన్స్ ఆడిన సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్







నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి.సెప్టెంబర్ 24.: సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో బాలికల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ప్రభుత్వ ఉద్యోగులు వేలాది మంది మహిళలు సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్స్ తో కలిసి బతుకమ్మ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి. డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.

## సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి. సెప్టెంబర్ 24.: మున్సిపల్ ఆధ్వర్యంలో బాలికల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ప్రభుత్వ ఉద్యోగులు వేలాదిమంది మహిళలు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్స్ తో కలిసి బతుకమ్మ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి. దయానంద్ విజయకుమార్. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మరియు సత్తుపల్లి నియోజకవర్గం అన్ని శాఖల ప్రభుత్వ అధికారులకు ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన. ఎమ్మెల్యే రాగమయి. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటి కి అందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు తో ప్రజలు సంతోషంగా ఉన్నారు అని ముఖ్యంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా మహిళలు పండుగ వాతావరణం ఉంది అని తెలియజేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు. కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ. ఎఫ్డిఓ ఎంపీడీవో. ఎమ్మార్వో. ఎస్సై. సిడిపిఓ. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి పట్టణ మాజీ కౌన్సిలర్ సీనియర్



నాయకులుచల్లగుండ్ల నరసింహారావు చల్లగుల్ల కృష్ణయ్య కమల్ పాషా సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు యూత్ పాల్గొన్నారు.

## టైల్స్-గ్రానైట్స్ షాపును ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ మట్ట రాగమయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్







నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి. సెప్టెంబర్ 24.: సత్తుపల్లి పట్టణం కాకలపల్లి రోడ్డు శివ సాయి అపార్ట్మెంట్ వద్ద. షేక్ జానీ - షేక్ నాగుల్ మేర. %ూ\%. టైల్స్ - గ్రానైట్స్ షాపు ను వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె. చెన్నారావు సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు మున్సిపల్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి పట్టణ మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు చల్లగుండ్ల కృష్ణయ్య కమల్ పాషా సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతాం

### జాప్ జిల్లా కార్యదర్శి యం. జోగిరెడ్డి




అనంతపురం సెప్టెంబర్ 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని జాప్ జిల్లా కార్యదర్శి యం. జోగిరెడ్డి పేర్కొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలోని రహదారులు మరియు భవనాల అతిధి గృహంలో బుధవారం జర్నలిస్ట్స్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 25 మంది జర్నలిస్టులతో జిల్లా ప్రధాన కార్యదర్శి జోగిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెన్నే రాజన్నలు సభ్యత్వం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల న్యాయ పరమైన సమస్యలపై జర్నలిస్ట్స్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేసి డిమాండ్ లను పరిష్కారం చేసుకున్నమన్నారు. ముందు ముందు కూడా




అలాగే జర్నలిస్ట్ ల సమస్యల పై పోరాటాలు చేస్తామన్నారు. అనంతరం స్థానికంగా వున్న సమస్యలపై స్థానిక జర్నలిస్ట్ లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని మండలాల్లో జాప్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ జాప్ సభ్యులు బి కోదండ రాములు, బి నిరంజన్, పి వేణుగోపాల్, ఏ మారుతి, కే రాజేష్, డి నరేష్, సుధా బండి, బియం దేవకుమార్, జెన్నీ దినకర్, తిమ్మప్ప, బి రంగస్వామి, హెచ్ మల్లప్ప, హెచ్ జయ రాములు, హయ్యత్ ఖాన్, సుధా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్







నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి. సెప్టెంబర్ 24.: సత్తుపల్లి పట్టణం లక్ష్మీప్రసన్న హాల్లో. మట్టా దయానంద్ గారి స్నేహితులు దాసరి చిట్టి అమ్మగారి మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి. దయానంద్ విజయకుమార్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి పట్టణ మాజీ కౌన్సిలర్స్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు చల్లగుల్ల కృష్ణయ్య కమల్ పాషా సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్నపూర్ణేశ్వరి అవతారంలో అమ్మవారు



ముత్తారం:నేటి శుభోదయం-24: ముత్తారం మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమము నిర్వహించారు.ఈ శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి అలంకరణ వస్తువుల్లో అతి ప్రాముఖ్యమైనటువంటి బంగారు ముక్కు పుడకను కేవలం 101 రూపాయలకే లక్కీ డ్రా నిర్వహిస్తున్నారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా దుర్గామాత సేవాసమితి వారు కోరుతున్నారు.

## కేశంపేట్ తాహసిల్దార్ రాజేందర్ రెడ్డి కి ఘన సన్మానం

### మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట్ తాహసిల్దార్గా నూతన బాధ్యతలు చేపట్టిన రాజేందర్ రెడ్డిని, బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్అప్ప, బి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్, మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోమాలపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాపిరెడ్డిగూడెం నరసింహులు, సుందరయ్య, సంగెం ఇబ్రహీం, కోడూరు రాములు, లే మామిడి ,బాలాజీ, లక్ష్మయ్య ,సంతపూర్ అంజన్న, చొప్పరి జంగయ్య, వేముల నర్వ గోపాల్, కొండారెడ్డిపల్లి దర్శన్, లింగం, అల్వాల సమీర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏ.ప్రకాష్ గౌడ్, కొనయపల్లి నరసింహారెడ్డి, లింగం దాన రాజేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ద్వారా పశు దాన పంపిణీ కార్యక్రమం



కూనవరం: సెప్టెంబర్24: నేటి శుభోదయం: కూనవరం పంచాయతీలో టేకుల బోరు గ్రామంలో బుధవారం కూటమి ప్రభుత్వం ద్వారా పశు దాన పంపిణీ కార్యక్రమం రైతులకు కూనవరం పశు వైద్యశాల డాక్టర్ మాధవి లత ఆధ్వర్యంలో పశు దాన పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ మాధవి మాట్లాడుతూ పశువుల యజమానులుకు కూటమి ప్రభుత్వం ద్వారా వచ్చిన పశుదాన పంపిణీ చేయడం జరిగిందని పశువుల యజమానులు దీనిని ఉపయోగించుకోవాలని ఈ దాన వలన పశువు సంపద జరుగుతుందని అనారోగ్యానికి గురికాకుండా ఉంటాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోని కూటమి నాయకులు అరకు పార్లమెంటు సభ్యులు ఎడవల్లి భాస్కర్ మండల ప్రెసిడెంట్ జనసేన దాసరి నరేంద్ర కుమార్ కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఏచ్చురవి చెలికాని మహేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ : మండలం లోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్: ఆర్.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని పైనంపల్లి, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

## ఆత్మ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన. సుంకపల్లి వీరభద్రం





నేటి శుభోదయ దినపత్రిక అశ్వరావుపేట ప్రతినిధి సెప్టెంబర్ 24.: సుంకపల్లి వీరభద్రం. తెలంగాణ ప్రభుత్వం ఆత్మ చైర్మన గా బాధ్యతలు చేపట్టారు ఈ సమావేశానికి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ. ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది వీరభద్రం ఈ సమావేశానికి అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గొమ్ముగూడెం గ్రామంలో ఉన్న బందెల దొడ్డి లో ఉన్న గేదేలు విడిపించుకుని పోవాలని గ్రామస్తులు విన్నపం



కూనవరం : సెప్టెంబర్23: నేటి శుభోదయం: కూనవరం మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీలో గొమ్ముగూడెం గ్రామంలో ఉన్న బందెల దొడ్డి లో 2 దున్నపోతు గేదేలు, 1 పెయ్యి లెగ దూడ మొత్తంగా 3 శాల్తీలు గత 20 రోజులుగా బందెల దొడ్డిలో ఉండటం జరుగుతుంది. ఎండాకాలంలోనే ఇవి తప్పిపోయి ఇక్కడ పొలాల్లోకి రావడం జరిగిందని, ఇప్పుడు పంటలు వేయడంతో వాటిని పట్టుకొని బందెల దొడ్డిలో వేయడం జరిగిందని గ్రామస్తులు తెలియజేశారు . వీటి గురించి చుట్టుపక్కల గ్రామాల వారు ఎవరు కూడా ఇప్పుడు దాకా వచ్చి ఈ పశువులను విడిపించుకోవడం జరగలేదు. ఈ పశువులు ఎవరికి చెందినవో ఆధారాలతో వచ్చి గొమ్ముగూడెం గ్రామానికి చెందిన వరక శ్యాం కుమార్ 9391871335 లేదా మర్రిగూడెం సెక్రటరీ రాజబాబు గారిని కూడా సంప్రదించవలెను. లేనిచో పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ నిబంధనలను అనుసరించి వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ విషయాన్ని మీ అందరికీ తెలియజేయడం జరుగుతుంది.

## ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెలుసుకుని విద్యార్థులకు మెలుకువలు నేర్పాలి



రాథోడ్, హైదరాబాద్, కూకట్పల్లి నేటి శుభోదయ సెప్టెంబర్ 24 :: శ్రీ చైతన్య యాజమాన్యం ఆధ్వర్యంలో, శ్రీ చైతన్య పాఠశాల కూకట్పల్లి శాఖ నందు ఉపాధ్యాయులకు రెండు రోజులు ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థి అని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు కొత్త కొత్త విషయాలు తెలుసుకొని విద్యార్థులకు అందిస్తూ విద్యార్థులను అన్ని రకాలుగా నిష్ణాతులను తయారు చేయాలని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయులందరూ ఉత్సాహంగా బతుకమ్మ ఆట ఆడుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సునీలా తో పాటు ఏ.జీ.ఎం శివరామకృష్ణ ఉపాధ్యాయులకు, బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు,హైదరాబాద్ ఎక్సిక్యూటివ్ కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేర్చాలని ఉపాధ్యాయులను కోరారు శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఎప్పటికీ అత్యున్న స్థాయిలో నిలపాలని ఉపాధ్యాయులు ఆదేశించారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు సార్ ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్. ఐ పద్మజ ,జోనల్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ , వెంకట శివ కూకట్పల్లి డీన్,ఇన్చార్జిలు మరియు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఏజెన్సీ 100% ఉద్యోగం రిజర్వేషన్ అమలు చేయాలి...

**ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి ప్రకటించాలి.**
**అక్టోబర్ 13 న జరిగే చింతూరు ఐటిడిఏ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి....**
**ఆదివాసి నిరుద్యోగుల డిమాండ్.**



ఏజెన్సీ ఆదివాసి నిరుద్యోగులకు ప్రజానీకా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల హామీ అమలు చేయాలని ఏజెన్సీ నిరుద్యోగుల 100% ఉద్యోగ రిజర్వేషన్ కల్పించే చట్టాలను రూపొందించాలని ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులకు స్పెషల్ డిఎస్సి ని ప్రకటించాలని చింతూరు కేంద్రంలో డివిజన్ స్థాయి నిరుద్యోగులు మరియు ఆదివాసి గిరిజన సంఘాలు ఆదివాసి జేఏసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు..

కూనవరం : సెప్టెంబర్24: నేటి శుభోదయం: చింతూరు డివిజన్ కేంద్రంలో బుధవారం నాడు ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఆదివాసీ నిరుద్యోగులు మరియు ఆదివాసి గిరిజన సంఘం ఆది వాసి జెఎసి, కొండరెడ్ల సంఘం సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి పాయం వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజెన్సీ లో ఆదివాసులకు 100% రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించాలని జీవో నెంబర్ 3 రద్దు అయిన తరువాత ఈనాడు అధికారంలో ఉన్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఆదివాసిలకు 100% ఉద్యోగ రిజర్వేషన్ చట్టబద్ధత చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి మెగా డీఎస్సీ పేరుతో ఏజెన్సీ ఉద్యోగాలను ఇతర జాతులతో ఉద్యోగ నియమకాలు చేపట్టడంతో ఆదివాసులకు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం తక్షణమే ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీలకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తూ స్పెషల్ ఏజెన్సీ డీఎస్సీని ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈసాధన కోసమే దశలవారీగా ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలోని పిసా తీర్మానాలతో పాటు మండల స్థాయి ఎమ్మార్వో కార్యాలయాలకు వినతి పత్రాలు ఇస్తూ అక్టోబర్ 13 వ తారీఖున చింతూరు ఐటిడిఏ కార్యాలయానికి అత్యధికంగా ఆదివాసి నిరుద్యోగులు రావాలని పిలుపునివ్వడం జరిగినది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదివాసులకు 100% ఉద్యోగ రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకోవాలని ఈ డిమాండ్ కు ప్రజా ప్రతినిధులు ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపిటీసీలు, సర్పంచులు, అందరూ పోరాటంలో కలిసి రావాలని ప్రభుత్వ స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ , గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్ , పూణే ప్రదీప్ కుమార్, గిరిజన సంఘం నాయకులు. ఆదివాసి జేఏసీ జిల్లా అధ్యక్షులు జల్లి నరేష్ , తిమ్మ సాయి, పోడియం రామకృష్ణ ఇతర జేఏసీ నాయకులు. యుటిఎఫ్ జిల్లా నాయకులు సోడి నాగేశ్వరరావు , కొండారెడ్ల సంఘం నాయకులు ముర్ల కనకా రెడ్డి , రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయులు సున్నం రాజులు మాస్టారు ,న్యాయవాది మడివి రవితేజ ,ప్రజా ప్రతినిధులు, ఇతర ఆదివాసీ నాయకులు, ఆదివాసి పెద్దలు, ఆదివాసి నిరుద్యోగులు పాల్గొన్నారు...

## పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన కార్యక్రమం



ముత్తారం:నేటి శుభోదయం-24: ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వారు పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ గ్రామాన్ని కృషి విజ్ఞాన కేంద్రం మూడు సంవత్సరాల పాటు దత్తత తీసుకొని గ్రామం యొక్క సమగ్ర అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను చేపడుతుంది. గ్రామంలోని రైతులు మరియు మహిళల్లో పోషకాహార భద్రతను పెంపొందించడానికి, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిడి డిఆర్డిఏ కాళిందిని మహిళలకి అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమల గురించి వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం వారు పోషకాహార భద్రత లో భాగంగా షెడ్యూల్డ్ కులాల ఉపరి ప్రణాళిక కింద చేపట్టిన పెరటి కోళ్ల పంపిణీ ని సద్వినియోగం చేసుకొని గ్రామంలోని మహిళలు ఒక ఎంటర్ప్రైస్ గా ఏర్పాటు చేయాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వారు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం గ్రామాల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. షెడ్యూల్డ్ ఉప ప్రణాళిక కింద కృషి విజ్ఞాన కేంద్రం పంపిణీ చేస్తున్న అసిల్ జాతి మేలైన పెరటి కోళ్ల పెంపకం ను గ్రామంలోని రైతులు చేపట్టి దీనిని ఒక ఉపాధి మార్గంగా ఏర్పర్చుకోవాలన్నారు. ఈ అసిల్ జాతి కోళ్ళు సంవత్సరానికి 120 నుండి 140 వరకు గుడ్లను పెడతాయని,మూడు నెలల్లో రెండున్నర కేజీల బరువు వస్తుందనిదీని మాంసం కూడా మంచి రుచి కలిగి మార్కెట్లో అధిక డిమాండ్ కలిగి ఉంటుందని రైతులకు వివరించారు. ఈ అసిల్ జాతి కోళ్లకు గుడ్లను పొదిగే గుణము ఉండదు కాబట్టి గ్రామంలో మహిళలు ముందుకు వచ్చినట్లయితే వారికి కృషి విజ్ఞాన కేంద్రం తరఫున 100 నుండి 200 గుడ్లు కెపాసిటీ గల చిన్న హేచరీ యూనిట్ని కూడా ఇస్తామన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు,మహిళలు అధిక సంఖ్యలో వినియోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ భాస్కర రావు, డాక్టర్ వినోద్ కుమార్, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ మల్లీశ్వరి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజయ్య అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లికి శరన్నవరాత్రులలో భాగంగా మూడవరోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణ



యాడికి సెప్టెంబర్ 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో ఉన్న పెద్దమ్మ తల్లి దేవస్థానం లో బుధవారం శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లికి శరన్నవరాత్రులలో భాగంగా మూడవరోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణ చేయడం జరిగింది. ఆశ్విజ శుద్ధ చవితి సందర్భంగా వేద పండితులచే హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు ప్రత్యేక పూలు పండ్లతోదేదీప్యమానంగా ఆలయ ప్రాంగణాన్ని అరటిపట్టలచే మామిడి ఆకులతో టెంకాయ పట్టలతో పచ్చదనం ఉట్టి పడేలా అలంకరించారు పెద్ద ఎత్తున వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. జై పెద్దమ్మతల్లి జై జై పెద్దమ్మతల్లి అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం అంతా మారు మోగింది రాత్రివేళ రంగురంగుల విద్యుత్ తోరణాలు ఎల్ఈడి బలుపులతో ఆలయ ప్రాంగణమంతా కాంతులు వేద చల్లడం జరుగుతున్నది. పండగ వాతావరణం ముందుగానే వచ్చిందా అనే విధంగా యాడికి పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో చాలా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరుగుతున్నది...



## బీఆర్ఎస్ కార్యకర్త శ్రీశైలం తండ్రి మృతి

**పరమర్శించిన కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, నాయకులు**
**అంత్యక్రియలకు ?10,500 ఆర్థిక సాయం అందజేత**

కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): మండల పరిధిలోని కొత్తపేట గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త గొల్లపల్లి శ్రీశైలం తండ్రి దశరథ అకాలమరణం చేందారు, ఈ విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్,బీఆర్ఎస్ నాయకులు మృతదేహనికి నివాళ్ళు అర్పించి, వారి కుటుంబాన్ని పరమర్శించి, బీఆర్ఎస్ పార్టీ నుంచ అంత్యక్రియలకు ?10,500 ఆర్థిక సాయం అందించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ కోఫ్షన్ మెంబర్ జమాల్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు జగన్ రెడ్డి, కృష్ణ,కల్పన వెంకటేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్, నాయకులు కుంటి లక్ష్మయ్య,ఆంజనేయులు, శ్రీను,సురేష్ గౌడ్, శ్రీకాంత్, పర్వీజ్, యాదగిరి,రమేష్,ఆశ్రత్, భాను, సత్తిష్, కేశవులు, తదితరులు నివాళ్ళు అర్పించిన వారిలో ఉన్నారు.

## కాళిఘాట్ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో.. అన్న ప్రసాద్ కార్యక్రమం.. బూర్గుల నవీన్ కుమార్

**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూరుగుల నవీన్ కుమార్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. కాళీఘాట్ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు.. బూర్గుల నవీన్ కుమార్ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుండె మోని పార్వతాలు, యాదగిరి రాజు, పల్నాటి నరేష్, గణపురం రాజు, బూర్గుల నాగేష్, బూర్గుల పరమేష్, బూడిద నాగేష్, కుండే జంగిలి, కుండే వెంకటేష్, బూడిద సతీష్, మంచే మహేష్, మంచే వెంకటేష్, కోర్ర రాజు, జెల్లా మహేష్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## సమాజసేవ!-చదువులోభాగమే! ప్రతీ విద్యార్థి సేవాభావం కలిగి ఉండాలి!

### ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం!



వి.ఆర్.పురం,సెప్టెంబర్24(నేటి శుభోదయ ప్రతినిధి): ప్రతీ విద్యార్థి సేవాభావం కలిగి ఉండాలని, సమాజ సేవ చదవులో భాగమేనని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్న మాణిక్యం, స్పష్టంచేశారు. బుధవారం జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం (ఎన్ ఎస్ ఎస్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్న మాణిక్యం, మాట్లాడుతూ,విద్యార్థులు ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని, మానవసేవే మాధవసేవని, సమాజసేవా కూడా చదువులో భాగమేనన్నారు. యువత చెడు వ్యసనాలకులోనుకాకుండా, ఉత్తమ పౌరులుగా తయారు కావాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్. శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవచేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసాభివృద్ధి చెందుతుందన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు మాట్లాడుతూ 1969 సెప్టెంబర్ 24న అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి.కె.ఆర్. వి.రావు 37 విశ్వవిద్యాలయాలలో జాతీయ సేవా పథకం (ఎన్. ఎస్.ఎస్) కార్యక్రమాన్ని ప్రారంభించారని, విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో సామాజిక సేవా కలిగి ఉంటేనే దేశ అభివృద్ధి జరుగుతుందన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి జి.హారతి మాట్లాడుతూ జాతీయసేవ జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదన్నారు. విద్యాభ్యాసనికి ఆటంకాలు లేకుండా సమాజ సేవా చేసే అవకాశం ఎన్.ఎస్.ఎస్, కల్పిస్తుందన్నారు. ఎన్.ఎస్.ఎస్, కోఆర్డినేటర్ జి. సాయికుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనుట వలన నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







## డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో!..

### సర్పంచ్ పర్యవేక్షణలో!..



వి.ఆర్.పురం,సెప్టెంబర్24(నేటి శుభోదయ ప్రతినిధి): కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వస్తి నారిసశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం,పెద్దమట్టపల్లి,సర్పంచ్ వెట్టి లక్ష్మీ, పర్యవేక్షణలో బుధవారం, డాక్టర్ అనిల్ కుమార్,ఆధ్వర్యంలోమెడికల్ క్యాంపు, నిర్వహించారు. ఈ సంధర్భంగా పెద్దమట్టపల్లి డాక్టర్ స్వర్ణలత ,మాట్లాడుతూ ఇది స్త్రీలకు సంబంధించిన కార్యక్రమం మని,వివరించారు. రక్తపోటు, డైయాబైటీస్,నోటి క్యాన్సార్, రొమ్ము క్యాన్సర్, యోని క్యాన్సర్, ఎముకల క్యాన్సర్, వ్యాధులకు స్క్రీనింగ్ చేసి మందులుఇవ్వడం జరిగిందనిచెప్పారు. 67మందికి మందులు ఇచ్చామని తెలిపారు. 4 జ్వరాల కేసులు, ఏ.ఎన్.సి.లు,6, పి.ఎన్.సి,లు 5,స్క్రీనింగ్ చేశామని వివరించారు. అంగన్వాడీ డిపార్ట్మెంట్, పోషకాహారాలు, కార్యక్రమం డిష్ ప్లే చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలోపి.ఎన్.ఎం, భద్రకాళి,హెచ్.వి,సీత, ఎం.ఎల్.పి.హెచ్, లు పోశమ్మ, మంగ, అనూష,ఎం.పి.హెచ్.ఏ, లు మహేశ్వరీ, శ్రీనివాస్ ఆశలు, అంగన్వాడీ టీచర్స్,తదితరులు హాజరయ్యారు.





## మంథని బాలికల జూనియర్ కళాశాలలో
# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



### ప్రిన్సిపల్ సయ్యద్ సలీం

మంథని, సెప్టెంబర్-24 (నేటి శుభోదయ) : మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేటుకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుంచి శ్రీజ ప్రథమ స్థానంలో నిలవడం హర్షణీయం అన్నారు. కళాశాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అకడమిక్ క్లాసులు మాత్రమే కాకుండా ఎంసెట్, నీట్, క్లాట్ మొదలైన పోటీ పరీక్షలకు సైతం విద్యార్థులను సిద్ధం చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం,రిటైర్డ్ ప్రినిపాల్ అంబరీష్, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి,శ్రీదేవి, సబిత, మౌనిక, సురేష్, దీపారాణి, సిబ్బంది రాజన్న, అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం



పులిచెర్ల, సెప్టెంబర్ 24,(నేటి శుభోదయ) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పేదరిక నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని ఇంచార్జ్ ఎంపీడీవో ముని రాజా అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పి బి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబం ఎంపిక మార్గదర్శకుల మ్యాపింగ్, సచివాలయ ఉద్యోగుల ద్వారా నిరంతర పర్యవేక్షణ. బంగారు కుటుంబాలు మరియు మార్గదర్శకులు మధ్య సమన్వయకర్తలుగా పేదరికం నిర్మూలన కోసం విధివిధానాలు. అమలు తీరుపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన మహిళలు - సంపూర్ణ కరమైన కుటుంబాలు



పులిచెర్ల, సెప్టెంబర్ 24,(నేటి శుభోదయ) : ఆరోగ్యకరమైన మహిళలు సంపూర్ణ కరమైన కుటుంబాలుగా ఉంటాయని వైద్యధికారులు డాక్టర్ హరిప్రియ, సుబ్రహ్మణ్యం లు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని మతుకువారిపల్లె సచివాలయం పరిధిలో చల్లావారి పల్లె గ్రామపంచాయతి నందు చిట్టారెడ్డిపేటలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు కిషోర బాలికలకు షుగర్, బిపి ,క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడానికి రక్తహీనత క్షయ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలు శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమ్ములు, వైద్య సిబ్బంది కృష్ణయ్య... శారద.. అంగనవాడి కార్యకర్తలు.. ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన

పులిచెర్ల, సెప్టెంబర్ 24,(నేటి శుభోదయ) : ప్రతి గర్భిణీలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని పొందుతూ ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీ దేవి అన్నారు. పులిచెర్ల మండలం పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పులిచెర్ల పి హెచ్ సి లో ఎనిమిదవ రాష్ట్రయ పోషక మహెూత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ... పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచెరవని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పిల్ల లేదు కదా శారీరక మానసిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రంలో చేర్చాలన్నారు. వైద్యాధికారి. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శిశువులు జననం కోసం గర్భవతులు ప్రతిరోజు మంచి పౌష్టికారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తహీనత పౌష్టికాహారం లోపాన్ని నివారించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ రాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు మొబినా, సుజాత, సరళ, పార్వతి,మాధవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమ అలంకారంలో అమ్మవారు



పులిచెర్ల, సెప్టెంబర్ 24,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం. జాండ్రపేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో శరవన్నవరాత్రి ఉత్సవాలలో



భాగంగా బుధవారం అమ్మవారు కుంకుమ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఆరుట్ల లో ఫైవ్ స్టార్ మొబైల్ షాప్ ప్రారంభోత్సవం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు - మాధగోని జంగయ్య గౌడ్.



ఇబ్రహింపట్నం (నేటి శుభోదయ)ప్రతినిది సెప్టెంబర్ 24: మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో జీవనోపాధిలోభాగంగాకట్రోత్,వెంకటేష్ నాయక్ ఏర్పాటు చేసుకున్న ఫైవ్ స్టార్ మొబైల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్,అనంతరం వెంకటేష్ నాయక్ మాధగోని జంగయ్యగౌడ్,శాలువాతో ఘనంగాసన్మానించారుఈసందర్భంగా మాట్లాడుతూ వెంకటేష్ నాయక్ మొబైల్ షాప్ వ్యాపారంలోబాగా అ భివృద్ధిచెందాలనిఅన్నారుఈకార్యక్రమంలో వెంకటేష్ నాయక్ కుటుంబ సభ్యులుతదితరులుపాల్గొన్నారు.

# న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

వైరా సెప్టెంబర్ 24 నేటి శుభోదయ: తెలంగాణానికి తలమానికంగా నిలిచే బతుకమ్మ పండుగ సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయనులు మరియు విద్యార్థినులు పది అడుగుల భారి బతుకమ్మను అత్యంత భక్తి శ్రద్ధలతో రకరకాల పూలను పేర్చి బతుకమ్మపైన గౌరీదేవిని ఉంచి పూజలు



నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్స్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, కుర్రా సుమన్ గార్లు గౌరి దేవికి పూలను అలంకరించి, నైవేద్యం సమర్పించి సంబురాలను ప్రారంభించారు. అనంతరం చప్పట్లతో, కోలాటాలతో, కోలాహలంగా బతుకమ్మను కొలిచి తెలంగాణ పల్లె పాటలు మరియు జానపద గేయాలతో బతుకమ్మను వైరా చెరువుకు సాగనంపారు. విద్యార్థినులు నిర్వహించిన కోలాట నృత్యాలువిశేషంగాఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్స్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, కుర్రా సుమన్ మాట్లాడుతూ పిల్లలు పూలతో తయారు చేసుకొచ్చిన బతుకమ్మలు



ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అలా తయారు చేసే బతుకమ్మలు పిల్లలు వివిధ రకాల పూలను సేకరించటం ఒపికగా పేర్చటం అనేది నిజంగా ఆ గౌరమ్మ ఇచ్చిన అతిపెద్ద దీవేనగా మాట్లాడారు. ఆడపిల్లలకు పూలకు విడదీయరాని బంధం ఉంటుంది. అందుకే పూల పండుగ అంటే ఆడపిల్లలకు కనుల పండగే అంటూ తెలంగాణా అంటేనే బతుకమ్మ, తెలంగాణా సంస్కృతికి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ. బతుకమ్మ పండుగ ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నాడు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదొవ రోజు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబురాలు ముగుస్తాయన్నారు. ఎంతో ఘన కీర్తి కల్గిన బతుకమ్మ పండుగ తెలంగాణా అస్థిత్వానికి చిహ్నం. అడవి పూలే అమ్మవారిగా వెలసే అద్భుత దృశ్యం బతుకమ్మతో ఆవిష్కృతం అవుతుందని, ఆటపాటల మేళవింపు పల్లె



తెలంగాణ ముచ్చటను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. అదేవిధంగా అంటువ్యాదులు, ప్రకృతి విపత్తుల నుంచి కాపాడాలని వేడుకుంటూ ప్రకృతి గౌరిని ఆటపాటలతో పూజించే వేడుకే బతుకమ్మ అన్నారు.



బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటూ దేశవిదేశాలలో కూడా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అటువంటి చరిత్ర సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాల వారికి అందివ్వడం మరియు పుస్తకాలలో ఉన్నటువంటి బతుకమ్మ పాఠను అనుభవం ద్వారా విద్యలో భాగంగా పిల్లలకు ఈరోజు నేర్పించటం జరిగింది ఈ కార్యక్రమం అంత చదువులో భాగమని మాట్లాడారు. మును ముందు ఇలాంటి కార్యక్రమాలు ద్వారాపిల్లలకు విద్యను భోదించాలి అని సూచించారు. ఈకార్యక్రమంలోపాఠశాలకరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్స్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, కుర్రా సుమన్, పిన్సిపాల్స్‌షాజీ మాథ్యూ,భువనప్రసాద్,ఎ.ఓనరసింహారావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్,ల పార్టీ నుండి తెలంగాణ జాగృతిలో భారీ చేరికలు

## మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ కప్పటి పాండురంగారెడ్డి తన అనుచరుల తో భారీ చేరికలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలనికి చెందిన కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...సామాజిక



తెలంగాణే లక్ష్యం గా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు వీడి జాగృతిలో భారీగా చేరికలు ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో సామాజిక తెలంగాణతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిఆర్ఎస్ కు చెందిన నాయకులు,కార్యకర్తలు బుధవారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి లో చేరారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ, ఆద్వర్యంలో కవిత సమక్షంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు వివిద పార్టీల నాయలులు కార్యకర్తలు బంజారా హిల్స్ లోని పార్టీ కార్యాలయం లో బుధవారం ,బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్రాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు వేదభవాని, కందుకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సభావట్ గణేష్ నాయక్, మాజీ ఎంపిటిసి ఎచ్ ఉండెల బాబురావు,యూత్ వింగ్ మాజీ మీడియా కోఆర్డినేటర్ శివరామక్రిష్ణా రెడ్డి పాటు సుమారు 200 మందికి పైగా జాగృతి తీర్థం పుచ్చుకున్నారు. జాగృతి అధ్యక్షురాలు కవిత బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జాగృతి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని సూచించారు.కప్పాటి పాండురంగారెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డిలు తదితరులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం ఆలుపెరగని పోరాటం చేశామని గుర్తు చేశారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఏ ఆదేశాలిచ్చిన సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో జాగృతి నాయకులు నవీన్ చారి అర్చన సేనాపతి,కోల శ్రీనివాస్,కంచర్ల



శివారెడ్డి, సంపత్ కుమార్,రవీందర్ ముదిరాజ్,భూషణ్ గౌడ్ జంగయ్య గౌడ్ కిరణ్ కుమార్,యాదగిరి, శ్రీనివాస్, నవీన్ గౌడ్,అమ్రీన్ సుల్తానియా,లావణ్య తదితరుల పాల్గొన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్

# రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ కార్యాచరణ

## తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## గిడ్డంగుల సంస్థ సామర్థ్యం మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల పెంపుకు చర్యలు

## సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేస్తాం

## ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెంలో శీతల గోదాముల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో



పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటు లోకి తీసుకుని వస్తామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేసామని, రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 కోట్ల అంచనాతో చేపట్టిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని, కోల్డ్ స్టోరేజ్ కోసం అవసరమైన 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, మంత్రి ఆదేశాల మేరకు కోల్డ్ స్టోరేజ్ కు డబుల్ లైన్ రోడ్డు అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో స్థానికంగా రైతులకు మేలు జరుగుతుందని, ఉద్యానవన శాఖ పంటల ఉత్పత్తి పెరుగుతుందని, మిర్చి రైతులకు కూడా కోల్డ్ స్టోరేజ్ ఉపయోగ పడుతుందని అన్నారు. రైతులు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కానున్న నేపథ్యంలో పంటల మార్పిడి విధానం అమలు చేయాలని, లాభాదాయక పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలో పెద్ద గోడౌన్ రైతులకు అందుబాటులోకి వచ్చి భవిష్యత్తులో రైతులు మార్కెట్లో పంట మంచి ధర సాధించేందుకు కోల్డ్ స్టోరేజ్ మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు పడతాయని సిపి ఆకాంక్షించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్థానిక రైతులకు ఉపయోగపడే విధంగా కార్పోరేషన్ చరిత్రలో మొట్టమొదటి సారిగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, దీనిని రైతులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని అన్నారు. మంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో మరో 5 లక్షల టన్నుల గోదాములు నిర్మించి గిడ్డంగుల సంస్థ సామర్థ్యం 10 లక్షల టన్నులకు పెంచేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే మూడు లక్షల టన్నుల గోదాములు నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండి కొర్ర లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జాలిముడి గ్రామంలో దేవీ నవరాత్రుల అన్న సమారాధనలో పాల్గొన్న 'శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి'

కోరుకొండ, నేటి శుభోదయం ప్రతినిధి: రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం జాలిముడి గ్రామంలో





శ్రీదేవి నవరాత్రులు సందర్భంగా బుధవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో జనసేన పార్టీ 'నా సేన కోసం.. నా వంతు' రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. శ్రీమతి వెంకటలక్ష్మి ముందుగా అమ్మవారిని దర్శించి నైవేద్యాలు సమర్పించారు. తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వెంకటలక్ష్మి స్వయంగా అన్న వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు, గ్రామస్తులు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## గోపాలపురం గ్రామంలో ఇళ్లల్లోకి వర్షపు నీరు..
# పట్టించుకోని అధికారులు



తిరుమలయపాలెం మండలం సెప్టెంబర్ 24 (నేటి శుభోదయ): తిరుమలయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో గోపాలపురం లో ఇటీవల భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు చేరాయి. వర్షపు నీరు ఇంట్లోకి రావడంతో పిల్లలతో ఆరుబయటకు వచ్చారు. వర్షపు నీరు తో గత కొంత కాలంగా ఇబ్బందులు





పడుతున్నా పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు ఇళ్లలోకి రావడంతో పిల్లలు, తాము జ్వరాల బారిన పడుతున్నామని, ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇళ్లలోకి పాములు, తేళ్లు, విష పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఏళ్లుగా స్మశానవాటిక రోడ్డు సమస్య
### సుబ్లేడు మాల సంఘం ఆవేదన.



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామం మాలవాడ ప్రజలు నాలుగు దశాబ్దాలుగా స్మశానవాటికకు వెళ్లే రహదారి లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వాడలో ఎవరైనా మరణిస్తే మృతదేహాలను తరలించేందుకు గ్రామస్తుల పడరాని కష్టాలు పడాల్సి వస్తోందని మాల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామ పెద్దలు చెబుతున్నట్లు ఎన్నోసార్లు అధికారుల ముందు మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, ఎన్నికల సమయంలో వచ్చే ప్రతి నాయకుడు "చేస్తాం చూస్తాం" అంటూ వాగ్దానాలు చేసినప్పటికీ ఎన్నికల అనంతరం ఎవరూ పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించిన వారు, వర్షాకాలంలో మట్టి రోడ్డు పూర్తిగా జారిపడడంతో మృతదేహాలను మోసుకెళ్లడం మరింత కష్టసాధ్యమవుతోందని వాపోతున్నారు. ప్రజలకు కనీస సౌకర్యం కూడా లభించడం లేదని మండిపడిన గ్రామస్తులు, ఇప్పటికైనా అధికార పార్టీ చొరవతో సీసీ రోడ్ నిర్మాణం చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. స్మశానవాటిక రహదారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు వేడుకుంటున్నారు.

## మంథని, రామగిరి మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్



మంథని/రామగిరి,సెప్టెంబర్ -24 (నేటి శుభోదయ) : మంథని, రామగిరి మండలాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జెఎన్టీయు హాస్టల్, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూలు, గురుకుల పాఠశాల, రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ , బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... మంథని ఆసుపత్రి కు వచ్చే పేషెంట్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్ లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు.



మంథని పట్టణ కేంద్రంలోని జెఎన్టీయు పాఠశాలలో కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టైల్స్, అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. గురుకుల పాఠశాలలో డార్మిటరీ మరమ్మత్తు పనులు చేపట్టాలని , లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు.రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ లో డి.ఎం.ఎఫ్.టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మంథని ఎంఈఓ పిఆర్ అనుదీప్, రామగిరి ఎంఈఓ పిఆర్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం
# రంగ రంగ వైభవంగా బతుకమ్మ





నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి,సెప్టెంబర్ 24.: ఈరోజు ఉదయం సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అధ్యక్షతన కమిటీ సభ్యుల కమిటీ కార్యాలయంలో సమావేశం జరిగింది దానిలో భాగంగా ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుల పోరానికి ప్రధాన కార్యదర్శిగా సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దోమ ఆనంద్ బాబుని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మరియు మార్కెట్ కమిటీ స్టాఫ్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం కార్యాలయం ఆవరణలో బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది.

# పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్లు

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలం, ఆరేంపులలో పర్యటించి పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రాష్ట్ర ప్రభుత్వంచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆరేంపుల గ్రామంలో నిర్మించి పూర్తి చేసిన తెల్ల విజయ కుమారి, చెన్నబోయిన నరేష్, షేక్ నాగుల్ పాషా, చిర్ర రాజ్యం, సమర్థపు మమత, షేక్ రంజాన్ పాషా లకు చెందిన ఇందిరమ్మ



ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు చిర్ర రాజ్యం ఇంట్లో మంత్రి, కలెక్టర్, సిపి లు భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారం, స్వార్థం కోసం కాకుండా పేద ప్రజల ఆత్మగౌరవం కోసం ఉపయోగపడాలనే తాపత్రయంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహ నిర్మాణ శాఖను తనకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో దివంగత వైఎస్ఆర్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు హౌసింగ్ కార్పోరేషన్ ను రద్దు చేశారని మంత్రి విమర్శించారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. గత పాలకులు సొంతింటి నిర్మాణాలను పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేశారని, ధనార్జన కోసం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందని అన్నారు. గత పాలకులు చేసిన భారీ అప్పులు, కుదేలైన ఆర్థిక వ్యవస్థ ఉన్న సమయంలో తమ ప్రభుత్వం



ఏర్పడినప్పటికీ పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిగిందని, తర్వాత రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గంలో నేడు గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు



చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. 15 కోట్లతో కోల్డ్ స్టోరేజ్ ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ ద్వారా శంకుస్థాపన చేశామని, సన్న వడ్లకు క్వింటాకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆరేంపుల గ్రామంలో పైలట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన

ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో నేడు 6 గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోష కరమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. మన ఖమ్మం జిల్లాలో మొదటి విడత క్రింద 16 వేల 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే 14 వేలకు పైగా ఇండ్లు మార్కింగ్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి మేరకు ప్రతి సోమవారం నిధులు చెల్లించడం జరుగుతుందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 142 కోట్ల రూపాయలు 10 వేల ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. అనంతరం ఆరేంపుల నుండి ఖమ్మం - వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు వయా యన్.డి.ఆర్. గోడౌను వరకు 77 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 20 లక్షల అంచనా



వ్యయంతో నిర్మించనున్న పశు సంవర్ధక ఉప కేంద్రం నూతన భవనం, ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాలకు, ఎం.పి.పి.ఎస్. ఆరేంపులలో 13.50 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గది



నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. తదనంతరం ఆరేంపుల జెడ్పీ హెచ్.ఎస్. పాఠశాల ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్దిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను, మంజూరైన నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు హరినాథ బాబు, వెన్నపూసల సీతారాములు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ శ్రీదేవి, ఎంఇఓ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భాష రాకున్నా భావాలతో సంభాషణ భళా - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:బిలుక విజయకుమార్: సెప్టెంబర్ 24 (నేటి శుభోదయ): అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవం సందర్భంగా డెఫ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిజామాబాదు వారు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీస్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్





శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వ్యక్తుల మధ్య సంభాషణకు భాష అవసరం.అలాంటి భాషను వినలేని,మాట్లాడలేని బధిరులకు సమాచారాన్ని అర్థమయ్యే రీతిలో అందించేందుకు ఆవిర్భవించినదే సంకేత భాష విధానం అన్నారు.బాడీ లాంగ్వేజ్, శరీర కదలికలు,కనుబొమ్మలను కదపడం, ముఖ కవళికల ద్వారా ఎదుటి వ్యక్తితో సంభాషణ చేసే నైపుణ్యాన్ని సంకేత భాష అందిస్తుందని వేళ్లు లేదా చేతి సంజ్ఞల ద్వారా మనసులోని భావాలను వ్యక్తపరచడం గొప్ప విషయం అన్నారు.2018 సెప్టెంబర్ 23న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మొదటిసారిగా అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవాన్ని నిర్వహించిందని ఈ సంవత్సరం 2025 అంతర్జాతీయ సంజ్ఞ భాషల దినోత్సవం యొక్క థీమ్ "సంజ్ఞ భాష హక్కులు లేకుండా మానవ హక్కులు లేవు". అన్నారు.సంజ్ఞ భాషను ఉపయోగించే వారి హక్కును గుర్తించకుండా, మర్యాద ఇవ్వకుండా బధిరుల హక్కులను పూర్తిగా సాధించలేమని ఈ థీమ్ నొక్కి చెబుతుంది అన్నారు.బాధిరుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేని కోరగా స్థలం %డ% నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి డి పి ఓ సౌందర్య,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ల లక్ష్మీ నారాయణ,భూపతి,డి ఈ డబ్ల్యూ ఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి సహకారం
### యువనాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ప్రతిష్ఠ కోసం స్థానిక యువ నాయకుడు కాసం ప్రేమ్ కుమార్ గౌడ్ తన వంతు సహాయంగా రూ.5116/- విరాళం అందించారు.సమాజ సేవా దృక్పథంతో, సామాజిక న్యాయానికి అంకితభావంతో ముందుకు వచ్చిన ఆయన సహకారానికి కేశంపేట మండల రజక సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ..ప్రేమ్ కుమార్ గౌడ్ సహకారం మాకు ఎంతో ప్రోత్సాహకరం.యువతలో సామాజిక చైతన్యం పెంచుతూ, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కంచుకోట దశరథ, చాకలి యాదయ్య, చాకలి నర్సింహ్, చాకలి రవి, చాకలి సాయిలు, చాకలి రాజు, చాకలి శ్రీను, చాకలి సత్యం, చాకలి మల్లేష్, చాకలి వేణు, చాకలి రమేష్ తదితర రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా దుర్గామాత భక్తులకు దర్శనం



రాజేంద్రనగర్,సెప్టెంబర్24(నేటి శుభోదయ): దేవి శరన్నవరాత్రుల సందర్భంగా డివిజన్ మాజీ అధ్యక్షుడు జి బాబురావు వారి ఇంటి ముందు ప్రతిష్ఠించిన అమ్మ మూడవరోజు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.ఈకార్యక్రమంలో శ్రీధర్,యాదగిరి,హరి గోపాల్,దయాకర్,రఘు కుమార్ రెడ్డి,జ్ఞానేశ్వర్,గణేష్, రాజు,అమ్మవారి మాల ధరించిన భక్తులు దర్శించుకున్నారు.

## బాపట్ల జిల్లా గ్రంధాలయం కు కంప్యూటర్లు అందజేత



నేటి శుభోదయ ప్రతినిధి : ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధీనంలో గల బాపట్ల జిల్లాలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఎంపిక చేసిన 15 గ్రంథాలయాలకి శిక్షణ ఫౌండేషన్ ద్వారా రెండు కంప్యూటర్లు, ఒక టీవీ, అందజేయడం జరిగింది . దీనిలో భాగంగా బాపట్ల శాఖ గ్రంథాలయంలో



ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ మెంబర్ శ్రీమతి ఎం పద్మజ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బారత్నమ్మ గారి చేతుల మీదుగా పిట్టలవానిపాలెం గ్రంథాలయాధికారి డాక్టర్ మొర్ల శ్రీనివాసరావు కి స్మార్ట్ ఫోన్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాపట్ల గ్రంథాలయ అధికారి శివాజీ గణేష్, శిక్షణ ఫౌండేషన్ సిబ్బంది కార్తీక్, బుచ్చిబాబు, గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో ప్రతిభ చాటిన నిజామాబాద్ వైద్య విద్యార్థులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:బిలుక విజయకుమార్: సెప్టెంబర్ 24 (నేటి శుభోదయ): నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల చివరి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థులు బోయిండల శ్రీ సూర్య,శశాంక్ ప్రేమ్ జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. 20 సెప్టెంబర్ 2025న సూరత్‌లో నిర్వహించిన MID-DERMACON 2025 2025 లో జరిగిన IADVL UG డెర్మటాలజీ క్విజ్ లో వీరు రెండవ స్థానం సాధించారు.ఈ క్విజ్‌కి సంబంధించిన ప్రిలిమినరీ పరీక్షలు ఆగస్టు నెలలో ఆన్‌లైన్‌లో నిర్వహించగా,దేశవ్యాప్తంగా 100కి పైగా బృందాలు పోటీలో పాల్గొన్నాయి.వాటిలోంచి 5 బృందాలు మాత్రమే జాతీయ ఫైనల్‌కి ఎంపికయ్యాయి. అందులో నిజామాబాద్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు మెరుగైన ప్రదర్శన కనబరచి రెండో స్థానం దక్కించుకున్నారని నిజామాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు.

# పాలకొల్లులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కి ఘన స్వాగతం



పాలకొల్లు, నేటి శుభోదయ ::: రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యేందుకు బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు హెలికాప్టర్ లో పాలకొల్లు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వారి సతీమణి నారా భువనేశ్వరి, కుమార్డు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు తొలుత రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు సాదరంగా ఆహ్వానం పలకగా, కేంద్ర, రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర విద్యుత్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు, రాష్ట్ర భవన నిర్మాణా కార్మికుల అభివృద్ధి బోర్డ్ చైర్మన్ వలవల బాబ్జి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ పీతల సుజాత, మైనార్టీ ఎఫైర్స్ అడ్వైజర్ ఎంఎ షరీఫ్, నరసాపురం, భీమవరం ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, మాజీ ఏఎంసి చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు తదితరులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె నూతన వధూవరులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు ఆశీర్వచనాలను అందజేశారు. తిరిగి పాలకొల్లు హెలిపాడ్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి దంపతులు, వారి కుమారుడు హెలికాప్టర్ లో మధ్యాహ్నం 2.25 గంటలకు విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

# 'కుటుంబాన్ని నడిపించే మహిళలు ఆరోగ్యపరంగా ముందుంటే ఆ కుటుంబం అభివృద్ధిలో ఉంటుంది..,'

### మహిళల అభ్యున్నతే కూటమి ధ్యేయం ...

రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి( ఏ.కె ): సమాజంలో కుటుంబాన్ని నడిపించేది మహిళలేనని వారు ఆరోగ్యపరంగా ముందుంటే ఆ కుటుంబం అభివృద్ధిలో ఉంటుందని తద్వారా ఆ సమాజం



ఉన్నతంగా ఉంటుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు నాలుగవ సచివాలయం పరిధి అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో సామాజిక శ్రీమంతాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పరిధిలో గర్భిణీ లకు సాంప్రదాయ బద్ధంగా శ్రీమంతాలు చేసి పౌష్టికాహారం కిట్టు పండ్లు అందజేశారు.



అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన బిడ్డలు కనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు గర్భిణీలు ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు వారు తినే పౌష్టికాహార ప్రాధాన్యం ప్రసవ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సిడిపిఓ జి గౌరమ్మ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్



సింహాచలం .గుల్జార్ బేగం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా తిరుమల స్కూలు ప్రతినిధి నున్న కృష్ణ గంగినా హనుమంతరావు , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిన జాహ్నవి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యానాపు ఏసు, అచ్చుల విజయకుమార్, ఎస్ ఆనంద్, ఆకుల నర్స వేణి, సోమల స్వామి, బివి రామారావు, తుమ్మల మురళి, వేముల చిన్న, నక్క దుర్గాప్రసాద్ , అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, స్థానిక సచివాలయ సిబ్బంది, గ్రామ మహిళా సంఘ సభ్యులు స్థానిక పెద్దలు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్,సెప్టెంబర్24 (నేటి శుభోదయ):శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా



ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సత్కరించారు.శాలువాతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను బహూకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..స్వామి వారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ క్రీడాకారులకు షూ పంపిణీ చేసిన శాప్ డైరెక్టర్ జగదీశ్వరి



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగించి శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తాయని స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. అక్టోబర్ ఐదు నుండి ఎనిమిదో తారీకు వరకు జెసాఫ్ ఆధ్వర్యంలో అనంతపురంలో జరగనున్న జర్నలిస్టు క్రికెట్ పోటీలకు వెళుతున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్టును ఆమె అభినందించారు. క్రికెట్ జట్టుకు ఆమె స్పోర్ట్స్ షూస్ ను అందించారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఎల్లప్పుడు అండగా %శ్రీ%ఉంటుందని రాష్ట్రంలో వారి సంక్షేమం కొరకు కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. అనంతపురంలో జరిగే క్రికెట్ పోటీలకు వెళ్లే ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు క్రికెట్ కప్ తో తిరిగి రావాలని ఆమె ఆకాంక్షించారు.

# ల్యాండ్ మాఫియా గ్యాంగ్ ఆక్రమణల నుండి నా భూమిని కాపాడండి.. సయ్యద్ మీర్

నేటి శుభోదయ సెప్టెంబర్ 24 శేరిలింగంపల్లి ప్రతినిధి: హఫీజ్‌పేట గ్రామం శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం. 78 వద్ద గోల్డ్ స్టోన్ ప్రసాద్ కీ చెందిన సైరస్ ఇన్వెస్ట్ మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముంబయి, సవేరా కన్స్ట్రక్షన్ కంపెనీ నుండి




క్రాఫ్ట్ అల్లో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొనుగోలు చేసినట్టు నకిలీ పత్రాలు సృష్టించి. ల్యాండ్ మాఫియా గ్యాంగ్ సభ్యులు వేదాం అగర్వాల్, గోపాల కృష్ణ అక్రమంగ 20 అనుచరులతో జె సి బి తో టిప్పర్ వ్యాన్ లతో స్టేటస్కో ఉన్న భూమిలో కీ దౌర్జన్యం తో చొరబడి చదును చేసి, చెట్ల ను నరికేసే కార్యక్రమం లను చేపట్టారు అని సయ్యద్ మీర్ అనే వృద్ధుడు మంగళ వారం ఈ వాట్సాప్ ద్వారా ఫిర్యాదును సైబరాబాద్ కమిషనరేట్ కు ఏ సీ పి, ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ ల కి పిర్యాదు చేశారు. దాదాపు 3.00 ఎకరాల భూమి కి సంబంధించిన అన్ని పార్టీలు స్టేటస్ కో నిర్వహించాలని ఆదేశించినప్పటికీ, భారత సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్.నం. 1797 ఆఫ్ 2023లో ఆదేశించింది. సర్వే నంబర్ 77 నుండి 80



హఫీజ్‌పేట గ్రామానికి సంబంధించి బ్యాచ్, రాష్ట్ర ప్రభుత్వం కూడా స్టేటస్ కో ఆర్డర్ ప్రభావంపై మెమో జారీ చేయడం ద్వారా స్టేటస్ కో ఆర్డర్‌ను ధృవీకరించింది. కొంతమంది మూడవ పార్టీలు నకిలీ పత్రాలు సృష్టించి, అక్రమ హక్కుదారుల ఆధారంగా మా ఆస్తిని అక్రమించడానికి దౌర్జన్యం తో కొంత మంది బౌన్సర్ లను వెంటేసుకుని జేసిబి తో చదును చేస్తూ ప్రయత్నిస్తున్నారు. మేము చాలా కాలంగా నైతికంగా ఆస్తిని కలిగి ఉన్నాము. ఇటీవల గౌరవనీయులైన సుప్రీంకోర్టు ఎస్ ఎల్ పి.నం. 2373-2377 ఆఫ్ 2020 , బ్యాచ్ తేదీ: 15-06-2023లో మూడవ పార్టీల వాదనలను తోసిపుచ్చింది (పారా.నం. 195) మరియు 2017 యొక్క ఎ.ఎస్.నంబర్.196 లోని అప్పీలేట్ కోర్టు కూడా సైరస్ ఇన్వెస్ట్‌మెంట్స్ ముంబై ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆరోపించిన పత్రాన్ని పక్కన పెట్టింది, దానిని చెల్లనిదిగా నిర్ధారించింది తేదీ 02-12-2023 హఫీజ్ పేట్ 2011లో సర్వే నెం. 78 హఫీజ్‌పేట గ్రామంలోని సబ్జెక్ట్ భూమిపై ఇలాంటి పరిస్థితి తలెత్తింది. మేము సి ఆర్ ఎల్ పి.నంబర్.3225 అఫిడవిట్ 2011ని దాఖలు చేసాము. హైకోర్టు రెండు పార్టీలను మియాపూర్ పోలీస్ స్టేషన్ ముందు హాజరు కావాలని ఆదేశించింది,



వారి వాదనలకు సంబంధించి రెండు పార్టీల పత్రాలను ధృవీకరించడానికి , మూడవ పార్టీలు ఎప్పుడూ పోలీస్ స్టేషన్‌కు రాలేదు మరియు అప్పటి నుండి మేము భూమిని స్వాధీనం చేసుకున్నాము. కాబట్టి ఎస్ హెచ్ వో మియాపూర్‌ను మా సర్వే నంబర్ నెం.78 హఫీజ్‌పేట్ విలేజ్ లోని దాదాపు 3 ఎకరాల ఆస్తిలో అక్రమంగా ప్రవేశించినందుకు అక్రమ హక్కుదారులపై ఎఫ్ ఐ ఆర్ ను నమోదు చేయమని అభ్యర్థించడము అయినది కోర్టు ఆదేశాల ప్రకారం మేము ఆస్తిని స్వాధీనం చేసుకున్నాము, మేము ఆ ఆస్తిపై పోలీసు రక్షణను కూడా పొందాము, 2010 తేదీ 14-04-2011న సి ఆర్ ఎల్ పి.నంబర్.3225లోని హైకోర్టు కోర్టు ఆదేశాల ప్రకారం ప్రధాన లింక్ పత్రాలను, ముఖ్యంగా ఆరోపించిన మూడవ పక్షాల లింక్ పత్రాలను ధృవీకరించమనీ ఎస్ హెచ్ వో మియాపూర్ ను ఆదేశించారు. అందువల్ల సైబరాబాద్ కమిషనరేట్ కు సయ్యద్ మీర్ తండ్రి పేరు అబ్దుల్ రెహమాన్ ఈ వాట్సాప్ ఫిర్యాదును అందించామని విలేఖరుల సమావేశంలో తెలిపారు. సయ్యద్ మీర్ మాట్లడుతూ ప్రతివాదుల నుండి మా భూమి నీ, మా ప్రాణాలని కూడా రక్షించాలి అని మియాపూర్ సీఐ కీ సమాచారం అందించి వారిని కలవడం కూడా జరిగింది అని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు

- ఆర్థిక మద్దతు అందించడం ప్రభుత్వ లక్ష్యం
- రైతుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి
- ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు 24 మంది సభ్యుల ప్రమాణ స్వీకారం
- 966 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, 19 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 19,02,204 రూపాయల చెక్కుల పంపిణీ



అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: అశ్వారావుపేట డివిజన్లో కొత్తగా ఏర్పాటు అయిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ కమిటీ రైతు సంక్షేమానికి ముఖ్యమైన ఘట్టంగా రైతు సలహా కమిటీ చైర్మన్ 24 మంది సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం, 966



ఇల్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ, అలాగే కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 19 లబ్ధిదారులకు 19, 02,204 చెక్కుల పంపిణీ కార్యక్రమం అశ్వారావుపేట లోని శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు , 24 సభ్యులు నియామక పత్రాలు అందుకుని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, పేదవర్గాల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి పేదవాడికి నిజమవ్వాలని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు, భరోసా , భద్రత అందించడం ప్రధాన లక్ష్యం అని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే ఇళ్ల నిర్మాణం, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్, గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన త్వరత సుమారు 11 లక్షల మందికి నూతన రేషన్ కార్డులు, సుమారు 7 లక్షల మంది పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. ఈ విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు అయ్యాయని, ప్రతి పేదవాడికి హక్కులు, వసతులు సులభంగా అందించబడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎటువంటి ఆర్భాటాలకు పోవటం ఏది చేయగలము ఏది చేయలేము అని అంచనాతో ప్రతి వర్గానికి చెబుతూ పేదవాడి గౌరవానికి భంగం కలగకుండా ఉండేవిధంగా పేదవాడు ఆత్మగౌరవంతో బతికే విధంగా పేదవాడికి పూర్తి మద్దతుగా ఈ ప్రభుత్వం నిలబడుతుందని మంత్రి స్పష్టం చేశారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి పేదవారికి మంచి చేసే కార్యక్రమాన్ని ఈనాడు ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇల్లు అనేది



పేదవారి ఆత్మగౌరమని వారి భరోసా భద్రత కల్పించే విధంగా ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవారికి అందిస్తున్నామని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం నుండి ఫౌండేషన్ గృహప్రవేశాల వరకు విడతల వారీగా లబ్ధిదారునికి ఖాతాలో నేరుగా ప్రతి సోమవారం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదవారు ఎక్కడా తలదించుకో కూడదనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల పేదవారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, హౌసింగ్ పిడి రవీంద్రనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రైతులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలి...

### నిరుద్యోగ భృతిని కల్పించాలి...

### 29న జరిగే మండల మహాసభను జయప్రదం చేయండి

### విస్తృత సమావేశంలో నందిపాటి మనోహర్ వెల్లడి ...



రాథోడ్, బోనకల్ , నేటి శుభోదయ, సెప్టెంబర్ 24 :: 2018 నుంచి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు దళితులకు అందటం లేదని వెంటనే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పేర్కొన్నారు మండల కేంద్రమైన బోనకల్ సిపిఎం పార్టీ కార్యాలయంలో కెవిపిఎస్ మండల విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా నందిపాటి మనోహర్ మాట్లాడుతూ రాను రాను నిరుద్యోగుల జీవితాలు అగమ్యంగా మారాయని వెంటనే నిరుద్యోగ భృతి కల్పించాలని ఆయన తెలిపారు ఆనాటి 2018 నుంచి ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయ కపోవడం తో ఎన్నో కుటుంబాలు ఉపాధి లేక అలమటిస్తున్నారని ఆయన అన్నారు వెంటనే రుణాలు మంజూరు చేసి దళిత కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు అంతేకాకుండా ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీల హామీలు అమలు చేయాలని ఆయన తెలిపారు ఈనెల 29వ తేదీన తేజ ఫంక్షన్ హాల్ నారాయణపురం రోడ్డు జానకిపురంలో జరిగే నాలుగవ కెవిపిఎస్ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ప్రతి గ్రామా గ్రామన అనేకమంది తరలివచ్చి ఈ మహాసభలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు అనంతరం మహాసభలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ నాయకులు ఉప్పెర శీను ఏసు పోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య రక్త పరీక్షలు




తిరుమలాయపాలెం సెప్టెంబర్ 24 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేక శిబిరం 5వ రోజున వెదుళ్ళ చెరువు గ్రామంలో కొనసాగింపబడుతున్నది. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ వారి సహకారంతో డాక్టర్ రాంబాబు, డాక్టర్ పాల్వాయి నిరీష, ఆధ్వర్యంలో వాలంటీర్లతో గ్రామస్థులకు కంటి పరీక్ష రక్త పరీక్షలు నిర్వహించబడినవి. అనంతరం







సమావేశంలో సామాజిక స్పృహ గురించి కార్తికేయ వివరించారు సాయంత్రం నిర్వహించిన సామాజిక సర్వేలో వాలంటీర్లు ప్రతి ఇంటికి తిరిగి వివరాలు సేకరించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ, నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరరావు, చంద్రమౌళి, పరుశు రాం, చామకూర ఉపేందర్ , చిలకమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు

## డిఎంహెచ్ఓ చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 24 (నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ క్యాడర్లు అయినా నర్సింగ్ ఆఫీసర్,ఫార్మసీ ఆఫీసర్,ఏఎన్ఎం పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ చేతులమీదుగా నియామక పత్రాలను అందజేశారు.బుధవారం నియామక పత్రాలు అందుకున్న వారిలో స్టాఫ్ నర్సులు/ నర్సింగ్ ఆఫీసర్లు -30,ఆరోగ్య కార్యకర్తలు/ ఏఎన్ఎం -3,ఫార్మసీ ఆఫీసర్లు-9 కలిపి మొత్తం 42 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్పు,ఓపిక,క్రమశిక్షణతో,అంకిత భావంతో ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన





వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు అభ్యర్థులకు తెలియజేశారు.ఇంకా ఈరోజు డీడీఎం-1,డిస్టిక్ ఎపి దమాలజిస్టు-1 ఉద్యోగాలకు ధ్రువపత్రాల వెరిఫికేషన్ చేసినట్లు,అదేవిధంగా డాటా ఎంట్రీ ఆపరేటర్లు-1,డాటా ఎంట్రీ ఆపరేటర్లు కం అకౌంటెంట్-3,సపోర్టింగ్ స్టాఫ్-2 ఉద్యోగాల కోసం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఏజెన్సీ ద్వారా నియామకం కోసం వ్రాయడం జరిగిందని,అన్ని కార్యక్రమాలు పూర్తయిన వెంటనే వారిని కూడా ఉద్యోగాలలో నియమిస్తామని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏవో రాజేశ్వర్,సూపరిండెంట్ పద్మ,రామకృష్ణ,శ్రీకాంత్,జస్టిన్, చందన,సుజనా, గంగామణి,లతా,సంధ్య ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత ప్రయోజనాల కోసం పార్టీ మార్పు...

### పాండు రంగారెడ్డికి పార్టీలు మారడం కొత్తేమి కాదు

### గుర్తింపు రావాలంటే... ప్రజల వైపునుండే వస్తుంది

### పాండురంగ రెడ్డి పార్టీ మార్పుపై మండిపడ్డ సమత ప్రకాష్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో... కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు మాట్లాడుతూ... కప్పటి పాండురంగ రెడ్డికి పార్టీ ఎన్ని అవకాశాలు ఇచ్చిన అప్పటికి వాటిని సద్వినియోగం చేసుకోకుండా... సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారడం పాండురంగారెడ్డి కి కొత్త ఏం కాదు అంటూ సమత ప్రకాష్ ఘాటుగా విమర్శలు చేస్తూ పాండురంగ రెడ్డి పై మండిపడ్డారు.. అంతేకాకుండా.. పార్టీ కోసం పనిచేసే మంచి వాళ్లను సైతం తన సొంత ప్రయోజనాల కోసం పాండు రంగారెడ్డి వాడుకుంటున్నాడని సమత ప్రకాష్ మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీలో.. ప్రజా పాలనలో పేదవారికి న్యాయం జరుగుతుందే తప్ప ఎక్కడ కూడా అన్యాయం జరగదని తెలియజేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలా చెప్పుకుంటూ వెళ్తే పేద ప్రజలకు అండగా ఉంటున్న పార్టీ ఏదైనా ఉంది అంటే ఏకైక పార్టీ అది కాంగ్రెస్ పార్టీ అని సమత ప్రకాష్ తెలియజేశారు

## అటవీ శాఖలో అవినీతి గద్దలు?

### ఇంటి దొంగలే స్మగ్లర్లకు అండ? - జెట్ స్పీడ్ తో సమాచారం లీక్



ఖమ్మం, తల్లాడ, నేటి శుభోదయ ::: అటవీ శాఖలు కొంతమంది చింతిస్తే అధికారులు అవినీతి భాగవతానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన అధికారులు అడ్డగోలు దందాలకు ఎగబడుతున్నారు. కంచె చేను మేసిన విధంగా కొంతమంది కిందిస్థాయి ఉద్యోగులు అక్రమ కలప వ్యాపారులతో చేతులు కలపడంతో అక్రమ కలప వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజుల్లుతుంది.అడిగినంత ఇస్తే అడిగేవారు లేరన్నట్టు..ఇంటి దొంగలే స్మగ్లర్లకు అండగా నిలుస్తుండటంతో వృక్ష సంపదను నిలువునా నరికేస్తూ పచ్చదనం లేకుండా పర్యావరణానికి ముప్పు వాటిల్లేలా చేస్తున్నారు. ఈ అక్రమార్కుల దాటికి విలువైన వేప,టేకు,చింత,తుమ్మ లాంటి ఎన్నో వృక్షాలు నెలకొరుగుతున్నాయి.పగటిపూట వృక్షాలను యంత్రాలతో కత్తిరించి చీకటి పడగానే ట్రాక్టర్లలో సామిల్లులకు బట్టీలకు తరలిస్తున్నారు.దీంతో విలువైన కలప ఇటుక బట్టీల్లో బూడిదగా మిగులుతుంది.అటవీ శాఖలో



కొంతమంది అవినీతి గద్దల వల్ల పల్లెల్లో కూడా పచ్చదనం కనుమరుగవుతుంది.గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ కలప వ్యాపారి ముద్దునూరు గ్రామంలో ఓ ఏజెంట్ ను ఏర్పాటు చేసుకొని పట్టపగలే అక్రమంగా భారీ వృక్షాలను నరికి ప్రధాన రహదారి పక్కనే ట్రాక్టర్ లో లోడ్ చేస్తుంటే సంబంధిత అటవీశాఖ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. స్పందించిన ఆ అధికారి వెంటనే తన క్రింది స్థాయి అధికారులు పంపిస్తానని సమాచారం ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. పై అధికారి నుండి సమాచారం అందుకున్న క్రింది స్థాయి అధికారి జెట్ స్పీడ్ తో నేరుగా అక్రమ కలప వ్యాపారిని సంప్రదించి సమాచారం ఇవ్వటమే కాకుండా, అతని తరపున బాధ్యత తీసుకొని సైలెంట్ గా సెటిల్మెంట్ కి ప్రయత్నించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయాన్ని గ్రామస్తుల పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో క్రింద స్థాయి ఉద్యోగి చేసేది ఏమీ లేక అక్రమ కలప తో లోడ్ చేసిన ట్రాక్టర్ను వెనువెంటనే బోర్డర్ దాటించేసాడని గ్రామస్తులు తెలిపారు.తన పరిధి కాదంటూనే తన పై అధికారి ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ స్మగ్లర్లకు అండగా నిలిచిన ఆ ఇంటి దొంగ పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## మాదాపురం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు

### పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న... మహిళ భక్తులు యువకులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలోని మాదాపురం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువకులు అమ్మవారి దీక్ష తీసుకొని పెద్ద ఎత్తున అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. గ్రామంలో మహిళ భక్తులు ప్రతి ఒక్కరూ ఆటపాటలతో రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున సందడి చేస్తూ మరియు యువత సైతం పాతకాలం నాటి ఆటపాటలు అన్ని మర్చిపోతున్నారు అంటూ.. రోజు కోలాటాలు వేయడం గ్రామంలో అందర్నీ అల్లరించే విధంగా చిన్నారులు సైతం బతుకమ్మలో పెద్ద ఎత్తున పాల్గొని భాగస్వామ్యులు గా ఉంటున్నారు

## మరణంతో పోరాడి విజయం వైపు దూసుకెలుతూ

### కమ్మగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మస్కు జంగయ్య.

### అనారోగ్యం కాదేమి అడ్డంకి.

### ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళుతున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 24: ఉపాధ్యాయ వృత్తే అతని ప్రవృత్తి కాని కాలం అతనికి కలిసి రాలేదు. అనారోగ్యం వెంటాడింది. మూత్రపిండాల వైఫల్యం ఫలితం డయాలసిస్. దాదాపు 15 నెలలపాటు నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్






చేయించుకున్నాడు. రోజురోజుకి క్షీణిస్తున్న అతని అనారోగ్యం చూడలేక అతని భార్య స్వరూప తన భర్తను రక్షించుకోవాలని తన ఒక మూత్రపిండాన్ని దానం చేయడానికి ముందుకు రావడంతో 2013 జనవరిలో నిమ్స్ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీభూషణ్ రాజు నేత్రత్వంలో మూత్రపిండ మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది. యాచారం మండలం చిన్నతుండ్ల గ్రామానికి చెందిన ఓ పేద దళిత కుటుంబంలో జన్మించిన మస్కు జంగయ్య ఉన్నత చదువులు చదివి 2002 డీఎస్సీ లో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి తులేఖుర్దు ప్రాథమిక పాఠశాలలో తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి, తదుపరి చేవెళ్ల మండలంలోని గుండాల ప్రాథమిక పాఠశాలలో, కందుకూరు మండలంలోని ఆకులమైలారం ప్రాథమిక పాఠశాలలో తన సేవలు అందించి విద్యార్థుల మనోవికాసభివృద్ధికి తీవ్ర కృషి చేసి పలువురి మన్ననలు పొందాడు. తదుపరి రాగన్నగూడ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సమయంలో మూత్రపిండాల వైఫల్యంతో మరణంతో పోరాడి, తన భార్య ఇచ్చిన కిడ్నీతో పునర్జన్మ పొందాడు. విజయవంతంగా తన వ్యక్తిగత జీవనాన్ని సాగిస్తూ తన ఉద్యోగ భాద్యతలను నిర్వర్తిస్తూ గతంలో పని చేసిన టీచర్ కాలనీ ప్రాథమిక పాఠశాలను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి, నేడు అదే స్ఫూర్తితో కమ్మగూడ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి కంకణం కట్టుకున్నాడు. 2024 జులైలో ఈ పాఠశాలలో చేరిన వెంటనే కాలనీ రోడ్డు సమస్య స్వాగతం పలికింది. హైకోర్టు ప్రమేయంతో ప్రహరీ గోడ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించి అధికారుల ప్రశంసలు పొందుకున్నాడు. స్థానిక రాజకీయ నేతలతో, కాలనీ వాసులతో స్నేహ భావం తో ఉంటూ పాఠశాల సమస్యలను వారి ముందు ఉంచుతూ ఒక్కక్కటి పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నాడు. స్వయంగా అన్నీ తానై ఏకోపాధ్యాయ పాఠశాల కావడంతో పాఠశాల పరిపాలనా, భోదనా, భోదనేతర భాద్యతలు అన్నీ తాను ఒక్కడే నిర్వర్తిస్తూ అనారోగ్య సమస్యలు అన్నింటిని మరచి శరవేగంతో ముందుకు వెళ్తున్నాడు. సొంత ఖర్చులతో పాఠశాల తరగతి గదుల తలుపులు పూర్తిగా పాడవడంతో రూ 18000 లతో కొత్త వాటిని బిగించడం జరింగింది. పిల్లలు వర్షానికి తడవకుండా అరుబయట న్యూ సుభాష్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు ఇరుపాక లక్ష్మారెడ్డి గారి సహకారంతో రూ 65000 లతో రేకులతో షెడ్ ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల భవనమునకు తానే స్వయంగా ముందు భాగాన రంగులు వేసుకోవడం విశేషం.



విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి తాజా మాజీ కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్ చేత ప్లేట్లు పంపిణీ చేయించడం జరిగింది. జంగయ్య ఉత్సాహం చూసిన గుండ్ల రాజిరెడ్డి, జీవన్ రెడ్డి, జయందర్ రెడ్డి తదితరులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం విశేషం. పాఠశాల భవనము పైకప్పు నుండి వర్షపు నీరు లీక్ కావడంతో దాతల కోసం అనేకుల చుట్టూ తిరిగి, చివరకు తుర్కయంజాల మున్సిపాలిటీ కమిషనర్ గారిని సంప్రదించగా, ప్రధానోపాధ్యాయుల ఆవేదన, ఆసక్తిని చూసి పాఠశాలను సందర్శించిన కమిషనర్, పాఠశాల పరిస్థితులను చూసి చలించిపోయి మరమ్మతులను ప్రారంభించారు. పాఠశాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు జంగయ్యను విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు అధికారులు సైతం ప్రశంశిస్తున్నారు.

## వ్యవసాయ వర్సిటీ -ఎన్ఐపిహెచ్ఎం సంయుక్తంగా పీజీ డిప్లమా కోర్స్

రాజేంద్రనగర్,సెప్టెంబర్24(నేటి శుభోదయ)బీ(ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్ మెంట్ తో ఒక కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.రాజేంద్రనగర్ పిజెటిఏయు పరిపాలన భవనంలోని ఉపకులపతి చాంబర్ లో జరిగిన సమావేశంలో పిజెటిఏయు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,ఎన్ఐపి హెచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ లు పరస్పరం అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు.ఈ ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు సంయుక్తంగా ఒక ఏడాది కాల పరిమితి



కలిగిన పీజీ డిప్లమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ కోర్స్ ను పంటల ఆరోగ్య యజమాన్యంలో నైపుణ్యాభివృద్ధితో కూడిన అంశాలతో ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా రూపొందించి ప్రారంభిస్తున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.ఈ ఒప్పందం జరగడం చాలా శుభ పరిణామమని అని జానయ్య



అభివర్ణించారు.వివిధ జాతీయ,అంతర్జాతీయ సంస్థలతో కుదుర్చుకునే ఒప్పందాల వల్ల రైతులు,విద్యార్థులు,బోధన సిబ్బందికి అత్యంత ప్రయోజనం కలుగుతుందని ఆయనన్నారు.తమ విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా పేరుగాంచిన కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ,వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలతో కూడా ఒప్పందం కుదుర్చుకొందని వివరించారు.గ్రామీణ ప్రాంత ప్రజలు,గ్రామీణ యువతకు ఒక నెల,మూడు నెలల వ్యవధితో స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నట్లు జానయ్య వివరించారు.వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి గ్రామీణ యువతను సిద్ధం చేసేందుకు నైపుణ్యాభివృద్ధి కల్పించి,వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు అందించే విధంగా ఈ స్వల్పకాలిక శిక్షణ ఇవ్వనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు.పిజెటిఏయుతో కలిసి నిర్వహించనున్న సంయుక్త పిజీ డిప్లమా కోర్సులో అనువర్తిత (దరఖాస్తు)అంశాలకి అధిక ప్రాధాన్యం ఇస్తామని ఎన్ ఐ పి హెచ్ ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ తెలిపారు.సాగులో రైతుల ఎదుర్కొంటున్న అధునాతన సవాళ్ళకి పరిష్కారాల్ని ఈ కోర్సు చూపుతుందని ఆయన తెలిపారు.కోర్సు చివరలో మూడు నెలలు ఇంటర్నన్ షిప్ కల్పించడం ద్వారా డిప్లొమా కోర్స్ చేసే అభ్యర్థులకి పరిశ్రమల్లో పనిచేసే అవకాశాలు లభిస్తాయని తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.గత రెండేళ్లలో ఈ కోర్సు పూర్తి చేసుకున్న అందరికీ ఉద్యోగ అవకాశాలు లభించాయని హనుమాన్ సింగ్ వివరించారు.ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో పిజెటిఏయు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,ఎన్ ఐపిహెచ్ఎం రిజిస్ట్రార్ కుర్రా శ్రీనివాస్,విశ్వవిద్యాలయం,ఐపిహెచ్ఎం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి వర్ధిల్లాలి

### మిషన్ మోడీ జాతీయ కార్యదర్శి డాక్టర్ అండేకర్ శ్రీనివాస్.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 24: ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న ప్రపంచ శాంతి దినోత్సవాన్ని జరుపుకుంటాం. కానీ నిజంగా మన ప్రపంచం ఎంతవరకు శాంతిని అనుభవిస్తోంది? ఈ ప్రశ్నకు సమాధానం వెతకడానికి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో మోర్డ్ ఆర్గనైజేషన్ గ్లోబల్ సేవా ఫౌండేషన్ కలిసి నిర్వహించిన కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మోర్డ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, మిషన్ మోడీ జాతీయ కార్యదర్శి డాక్టర్ అండేకార్ శ్రీనివాస్ ప్రసంగిస్తూ యుద్ధాల వల్ల కలిగే వినాశనాన్ని హృదయపూర్వకంగా వివరించారు. ఆయన చెప్పినట్లుగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం రెండు సంవత్సరాలకు పైగా కొనసాగుతూనే ఉంది. ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణ రోజురోజుకూ రక్తపాతం పెంచుతోంది. ఒకప్పుడు సోమాలియాలో ఆకలి చావులు జరిగినట్లు, ఇప్పుడు గాజాలో చిన్నారులు ఆకలితో ప్రాణాలు కోల్పోవడం మన హృదయాన్ని కదిలించే దృశ్యం. యుద్ధం అనేది రాజ్యాల మధ్య




జరుగుతున్నది కాదు, అది నేరుగా ప్రజల జీవితాలపై ముద్ర వేస్తోంది. భయంతో, ఆకలితో, అనిశ్చితితో అల్లాడే ప్రజల బాధ యుద్ధానికి నిజమైన ప్రతిరూపం. కాబట్టి ప్రతి దేశం యుద్ధాలనుంచి విముక్తి పొంది శాంతి స్థాపనకోసం కృషి చేయడం ఈ యుగపు అత్యవసరం అని ఆయన పిలుపునిచ్చారు. పక్క దేశములో యుద్ధాలు వస్తే నా కేమిటని ఉదాసినముగా ఉంటే ఒక రోజు ఆ మంట మనకే తగులుతుంది. ప్రపంచదేశాలు దేశాల మధ్య శాంతి స్థాపనకు ముమ్మరమైన కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న ఎన్జీవోలకు ప్రపంచ శాంతి పురస్కారాలు అందజేయడం విశేషం. ఇది శాంతి కోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిచ్చే అంశం. కార్యక్రమంలో వంశీ కృష్ణ, ట్రాఫిక్ డీసీపీ రామ్ దాస్ తేజ్ వత్, సినీ నటులు రాగిణి, లలిత, సృజన, ప్రియాంక, మిసెస్ ఇండియా మీనూ సింగ్, ముసాలి ఖాన్, హీనా భాటియా, డాక్టర్ పంకజ్ కతవాని, దివ్య తాప, డాక్టర్ కె. సిద్ధేశ్వర్ తదితరులు పాల్గొని శాంతి సందేశాన్ని పంచు కున్నారు. ప్రపంచశాంతి దినోత్సవం అనేది ఒక వేడుక కాదు మందరిని ఆలోచింపజేసే సందర్బం. యుద్ధాలు నిలిచి పోతేనే నిజమైన అభివృద్ధి సాధ్యం. శాంతి కోసం ప్రతి వ్యక్తి ప్రతి దేశం కృషి చేయాల్సిన సమయం ఇది అన్నారు.

## సమాజంలో ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి!...

### అధ్యక్ష కార్యదర్శిలు గౌరవాధ్యక్షులు!...

### దన్నాన రామారావు!...

### మసకపల్లి సత్తిబాబు!... కప్పల కృపారావు!...



వి.ఆర్.పురం,సెప్టెంబర్24(నేటి శుభోదయ ప్రతినిధి): సమాజంలో ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి,ప్రభుత్వానికి ప్రజలకు,ప్రభుత్వాధికారులకు వారధిగా నిలిచేవారేజంర్నలిస్టులని,అధ్యక్ష కార్యదర్శిలు, గౌరవాధ్యక్షులు దన్నాన రామారావు, మసకపల్లి సత్తిబాబు, కప్పలు కృపారావు, స్పష్టంచేశారు. బుధవారం ధారపల్లి ప్రాంతంలో!పిక్నిక్ ఏర్పాటు చేసుకున్నారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ సమాజంపట్ల, అధికారులపట్ల,ప్రభుత్వంపట్ల విశ్వాసంతో వార్తలు ప్రజలకు అందించాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి,మధ్య వారధిగా పనిచేస్తూ వార్తలు రాయాలని,నిజాన్ని నిర్భయంగా రాసి అందరి మన్ననలు పొందాలని చెప్పారు. విన్నది విన్నట్లుగా!చూసింది చూచినట్లుగా!చెప్పింది చెప్పినట్లుగా! అద్భుతమైన పదాల అల్లికతో ప్రజలను మెప్పించే విధంగా వార్తలు రాయాలని విన్నవించారు. మనంరాసేప్రతీ వార్త ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ప్రజాసేవలో పత్రికావిలేఖర్ల(జంర్నలిస్టుల) పాత్ర ముఖ్య భూమిక పోషిస్తుందని,దానికనుగుణంగా ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా హబ్ డేట్ అవ్వాలని,వారు సూచించారు. ప్రతీవార్త రాసేముందు తప్పులు లేకుండా, ఎవ్వరినీ కించపర్చకుండా వార్తని మొడలైజేషన్ చేయాలని, అప్పుడే అందరివారిగా నిలుస్తారని చెప్పారు.ఈ ఈవెంట్ కార్యక్రమంలో "జంర్నలిస్టు" కమిటీ సభ్యులు వై నాగేంద్రబాబు, గోలి వికాస్,కోట్ల నరేష్, గుటాల వెంకటేశ్వర్లు,ముత్యాల సాయి కుమార్,బావి నాగేశ్వరరావు, సురేష్, ఎడ్ల రాజు,లక్ష్మణ్ బాబు,బండి మహేష్, సైదా రెడ్డి, గణేష్,

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన

### బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొలను ప్రదీప్ రెడ్డి మిత్రబృందం



రాజేంద్రనగర్,సెప్టెంబర్24 (నేటి శుభోదయ):దేశ ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కుంటుపడి ప్రపంచం ముందు తలదించుకునే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన శంషాబాద్ మండలానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొలను ప్రదీప్ రెడ్డి మిత్రబృందంతో కలసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి,మాజీ డిసిసిబి డైరెక్టర్ సతీష్,బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళిదర్ రెడ్డి,శంషాబాద్ మండలం పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు,శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్,త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపాతి పరమేశ్వరి,ఆర్.బి నగర్ కౌన్సిలర్ కొన్నమొల్ల శ్రీనివాస్,బుచ్చిరెడ్డి,దీప మల్లేష్ ముదిరాజ్,నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మంచర్ల శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,పరంధాములు,హనుమంతు ముదిరాజ్,కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా,చరణ్,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.అనంతరం శంషాబాద్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.





## కోలన్ గూడ గ్రామంలో బిజెపి బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### గ్రామ శాఖ అధ్యక్షులు వేణుగోపాల కృష్ణ ఆధ్వర్యంలో చేరికలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా గ్రామంలో... బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి గ్రామ శాఖ అధ్యక్షులు బండ వేణుగోపాలకృష్ణ మరియు ఉపాధ్యక్షులు వేల్పూరి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో.. వేల్పురి రాజు యాదవ్, ఆదరణ జంగయ్య బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కోడూరి జంగయ్య వేల్పురి రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

## తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండగ బతుకమ్మ

### తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య







ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక మమత హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు జరిగాయి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు తెలంగాణ సిద్ధమైందని, మహాలయ అమావాస్య నాడు ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు ఆశ్వీయూజ అస్తమితో ముగుస్తాయని వివరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు అత్యంత ప్రధానమైనదిగా, తెలంగాణలో ఆడపడుచులు పకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగు రంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారని తెలియజేశారు. అనంతరం వివిధ రకాల పూలను త్రికోణంలో అమర్చి చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మా పాటలను పాడారు. ఈ కార్యక్రమంలో డీ.జి.ఎం చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టీ. ఎల్. ఎన్. శర్మ, నాగ ప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కెవిఆర్, హరినాద్ రెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మున్సిపల్ కార్మికులకు జి ఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె. రుద్రకుమార్, అల్లి దేవేందర్




చేవేళ్ల సెప్టెంబర్ 24 నేటి శుభోదయ(ప్రతినిధి: తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపల్ ఆఫీస్ ముందు బుధవారం నాడు మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ధర్నా చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జె.రుద్రకుమార్, అల్లి దేవేందర్ మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపల్ ఏర్పడి దాదాపు 9 నెలలు గడుస్తున్న కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించడం లో మొయినాబాద్ మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు కార్మికులకు మున్సిపల్ చట్టాల ప్రకారం వేతనాలు, యూనిఫార్మ్, గుర్తింపు కార్డులు తదితర బెనిఫిట్స్ అన్ని కల్పించాలని లేనిపక్షంలో విధులు బహిష్కరించి నిరవధికంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ సిఐటియు ట్రాన్స్పోర్ట్ యూనియన్ అజీజ్ నగర్ అధ్యక్షులు దప్పు మహేందర్, సిఐటియు నాయకులు మేకల అశోక్ నాగేష్ గౌడ్ మున్సిపల్ యూనియన్ నాయకులు రత్నం సుధాకర్ సురేష్ కొమ్ము కృష్ణ జగన్ ఏసు నరసింహ వెంకటేష్ ప్రమీల కృష్ణవేణి మైసమ్మ తదితరులు పాల్గొన్నారు

## వైరాలో వాహనాలను తనిఖీ చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్

### పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు



వైరా సెప్టెంబర్ 24 నేటి శుభోదయ: వైరాలో ప్రధాన రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు సరైన పత్రాలు లేని వాటిపై కేసులు నమోదు చేశారు. ప్రతి వాహనాన్ని ఆయన క్షుణ్ణంగా



పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ఎంవీఐ మాట్లాడుతూ వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని వెల్లడించారు. రోడ్డు భద్రత సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడుకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కాలం చెల్లిన వాహనాలను నడిపితే సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది ఉన్నారు.

## అట్టహాసంగా శ్రీరంగపట్నం రైతు సహకార పరపతి సంఘం (సొసైటీ) నూతన అధ్యక్షులుగా 'అడపా వీరబాబు' ప్రమాణ స్వీకారోత్సవం..

### నియోజకవర్గం నలుమూలల నుంచి తరలి వచ్చిన కూటమి శ్రేణులు..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి:: రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం రైతు సహకార పరపతి సంఘం (సొసైటీ) నూతన అధ్యక్షులుగా 'అడపా వీరబాబు' ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఆయనతోపాటు సభ్యులుగా వెంకటరమణ, మాధవిలు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. రాజనగరం నియోజవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, టిడిపి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, బిజెపి ఇన్చార్జి నీరుకొండ వీరన్న చౌదరి, ఎన్డీఏ కూటమి.. ఆదేశాలు... సూచనల



మేరకు కూటమి బలపరిచిన అభ్యర్థి అయినటువంటి.. అడపా వీరబాబు శ్రీరంగపట్నం సొసైటీ అధ్యక్షునిగా నియమింపబడ్డారు. ఆయన గత 25 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితులు. గతంలో కోటి రామాలయం చైర్మన్గా, గ్రామపంచాయతీ ప్రెసిడెంట్గా, తూర్పుగోదావరి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులుగా, ప్రస్తుతం క్లస్టర్ ఇన్చార్జిగా పలు పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ 'బొడ్డు'కి అత్యంత సన్నిహితుడుగా టిడిపి సీనియర్ నాయకులుగా అడపా వీరబాబు స్థానిక రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ఆరు గ్రామాల పరిధిలో ఉన్నటువంటి శ్రీరంగపట్నం సొసైటీ సహాయ సహకార పరిమితి సంఘం(సొసైటీ)చైర్మన్ గా వీరబాబును నియమించడం పట్ల టిడిపి,



జనసేన, బిజెపి నాయకులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో వీరబాబు మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా సాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్చాలతో వీరబాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 'రుడా' చైర్మన్, టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం మార్కెట్ యార్డ్ చైర్మన్ తనకాల వెంకటరమణమ్మ నాగేశ్వరరావు, బూరుగుపూడి సొసైటీ చైర్మన్ కంటే నాగకేశవరావు, కోరుకొండ సొసైటీ చైర్మన్ బత్తుల గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు కోర్పు నరేంద్ర కుమార్, అడ్డాల శ్రీనివాస్, గంగిశెట్టి చంటిబాబు, టిడిపి జిల్లా కార్యదర్శి శ్రీమతి ఖండవిల్లి లక్ష్మి, డాక్టర్ అడపా శ్రీనివాస్, కందుల బాబు రాయుడు, రొంగల శ్రీనివాస్, బదిరెడ్డి సత్యనారాయణమూర్తి (దొర), దూది కాంతారావు, మాతా సీతారాముడు, కోరుకొండ, సీతానగరం, రాజానగరం, మండలాలకు చెందిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గద్దెలో అన్నపూర్ణ దేవికి 108 పిండి వంటలు నైవేద్యం..





గోకవరం నేటి శుభోదయ.: శ్రీ వీరభద్రుని గద్దె కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మూడవరోజు అమ్మవారి అన్నపూర్ణాదేవి అలంకారం కావడంతో శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు మరియు గ్రామస్తుల సహకారంతో 108 రకాల పిండి వంటలు అమ్మవారికి మహా నైవేద్యంగా సమర్పించారు. ఆలయ అర్చకులు బాలు శర్మ మరియు కృష్ణ శర్మలు అమ్మవారి 108 రకాల పిండి వంటలు పూజల నిర్వహించి నైవేద్యం పెట్టారు. ముందుగా ఆలయంలో ప్రదక్షిణాలు చేసి జై దుర్గా జయ దుర్గా జయ దుర్గ భవాని మాతాకు జై అంటూ అమ్మవారి సన్నిధిలో ప్రసాదాలు ఏర్పాటు చేసి అమ్మవారి పారాయణం నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

## తెలంగాణ అమరవీరుల జ్ఞాపకార్థం యువతకు క్రికెట్

### లిక్కి సరిత పాండురంగారెడ్డి.

### దసరా పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 24: యాచారం మండలంలోని చింతపట్ల గ్రామంలో దసరా పండుగ సందర్భంగా తెలంగాణ అమరవీరుల స్మారకార్థం గ్రామంలో యువకులు క్రికెట్



టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కి ఆర్థికంగా మొత్తం సహకారం మాజీ సర్పంచ్ లిశ్రీ లిక్కి సరిత పాండు రంగారెడ్డి అందించారు. విజేతలకు 20,000 మొదటి బహుమతి,10,000/- ద్వితీయ బహుమతి ప్రకటించారు.ఈరోజు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం లో శ్రీ లిక్కి పాండు రంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి తెలంగాణ అమరవీరుల చిత్రపటానికి నివాళు లు అర్పించి,తెలంగాణ అమరవీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ నీ ప్రారంబించారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమం లో కూడా చింతపట్ల గ్రామం నుండి తాము పాల్గొన్నామని, గ్రామం చక్కటి పాత్ర వహించిందని తెలిపారు.చాలా మంది పోరాటం లో అమరులయ్యారని వారి జ్ఞాపకార్థం టోర్నమెంట్ నిర్వహించడం మంచి ఆలోచన అని అన్నారు.క్రీడలు యువతకు డ్రగ్స్, చెడు వ్యసనాలకు , మొబైల్ ఫోన్ లకు దూరం చేసి,యువకుల మానసిక ఆరోగ్య స్థితిని మెరుగుపరుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా గ్రామం లో ఎప్పుడు ఎలాంటి కార్యక్రమం నిర్వహించిన పెద్ద మొత్తం లో ఆర్థిక సాయం చేసే రంగారెడ్డి కి శాలువ తో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నమెంట్ వారం రోజులు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమ లో లిక్కి పాండు రంగారెడ్డి,మహ్మద్ ఇబ్రహీం, గిరి , జహంగీర్, నరేష్, రమేష్ , మహ్మద్ సాబేర్ , మచ్చ జంగయ్య,రజ్వీ ,మహేష్, వెంకటేష్, కరుణాకర్,శివ, మధు,అజయ్,గిరి,సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించి ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తా

### నూతన జే. సి. గా బాధ్యతలు చేపట్టిన మల్లారపు నవీన్



మచిలీపట్నం సెప్టెంబర్ 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించి జిల్లా ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తానని నూతన సంయుక్త కలెక్టర్ మల్లారపు నవీన్ పేర్కొన్నారు. కృష్ణాజిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వంచే ఇటీవల నియమితులైన మల్లారపు నవీన్ బుధవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్ పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, డీఎస్ఓ మోహన్ బాబు, బందరు ఆర్డిఓ స్వాతి, మార్కెటింగ్ ఏడి నిత్యానందం తదితర జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రాధిక, పలువురు కలెక్టరేట్ సిబ్బంది నూతన సంయుక్త కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎవరికీ అప్పగించిన పనులు వారు సజావుగా చేయాలని కలెక్టరేట్ సిబ్బందికి సంయుక్త కలెక్టర్ సూచించారు. అదనంతరం సంయుక్త కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను 2019 బ్యాచ్ ఐఏఎస్ అధికారినని, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన ప్రజా సమస్యలు, భూ సమస్యలు, ధాన్యం సేకరణ సమస్యలను ప్రభుత్వ నియమాల ప్రకారం శక్తి వంచన లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని ప్రభుత్వ అధికారులందరూ, కలెక్టరేట్ సిబ్బంది, పాత్రికేయులు అందరి సహకారంతో ప్రజలకు మంచి సేవలు అందించే అవకాశం లభిస్తుందని కోరుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సంయుక్త కలెక్టర్ సమాధానం చెబుతూ తన స్వస్థలం తిరుపతి అని, అక్కడే విద్యాభ్యాసం చేశానని, సత్యసాయి జిల్లా పెనుగొండలో సబ్ కలెక్టర్ గా పనిచేశానని, శ్రీకాకుళం జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా శిక్షణపొంది అక్కడే సంయుక్త కలెక్టర్ గా కూడా పనిచేశానన్నారు. సి ఆర్ డి ఏ లో అదనపు కమిషనర్ గా పనిచేశామన్నారు. ప్రస్తుతం రెండవసారి సంయుక్త కలెక్టర్ గా కృష్ణాజిల్లాలో పదవీ బాధ్యతలు స్వీకరించామన్నారు. సిఆర్డిఏ పరిధిలో కృష్ణాజిల్లాలో కొన్ని ప్రదేశాలు వస్తాయని వాటి గురించి కొంతవరకు తెలుసునని సంయుక్త కలెక్టర్ చెప్పారు అనంతరం సంయుక్త కలెక్టర్ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని కలెక్టరేట్లోని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## బుద్వేల్ కట్ట మైసమ్మ దేవాలయంలో దసరా ఉత్సవలో శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు



రాజేంద్రనగర్,సెప్టెంబర్24(నేటి శుభోదయ): బుద్వేల్ కట్ట మైసమ్మ దేవాలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.అందులో భాగంగానే మూడో రోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు కనకదుర్గమ్మకు స్థానికులు శేఖర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కోరని శ్యామ్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..అమ్మవారి అవతారాల్లో అన్నపూర్ణాదేవి



రూపం విశిష్టమైనది.మూడవ రోజు కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రదర్శించిన దుర్గమ్మ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు.సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ దేవిగా అలంకృతమైన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు.ఓ చేతిలో అక్షయపాత్ర,మరో చేతిలో గరిట పట్టి మానవాళి ఆకలి దప్పులను తీర్చే తల్లి అన్నపూర్ణ దేవి రూపం భక్తుల్లో పారవశ్యాన్ని నింపుతోంది.ప్రాణికోటికి జీవనాధారం అన్నం.అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు.సాక్షాత్తు పరమేశ్వరుడికే భిక్షపెట్టిన దేవత అన్నపూర్ణాదేవి.ఈ తల్లిని ధ్యానిస్తే ధనధాన్యవృద్ధి,ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి.అన్నపూర్ణాదేవి ధరించిన రసపాత్ర అక్షయ శుభాలను అందిస్తుంది.అమ్మవారికి నైవేద్యంగా పరమాన్నం,బూరెలు సమర్పిస్తారు.

## ఎంపికైన డీఎస్సీ అభ్యర్థుల విజయవాడ ప్రయాణ ఏర్పాట్లు పూర్తి..

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి( ఏ.కె.): డీఎస్సీ-2025లో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల విజయవాడ ప్రయాణ ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ డా. కీర్తి చేకూరి తెలిపారు. విజయవాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి నియామక పత్రముల జారీ కార్యక్రమానికి హాజరయ్యే ఉద్దేశంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎంపికైన అభ్యర్థులు ఒక్కొక్కరు ఒక సహాయకుడు/సహాయకురాలతో కలసి 24.09.2025 సాయంత్రం వారికి కేటాయించిన పాఠశాలలో రిజిస్ట్రేషన్ నిమిత్తం హాజరుఅవ్వడం జరిగిందన్నారు. బుధవారం రాత్రి రాజమహేంద్రవరం చేరుకున్న అభ్యర్థుల వసతి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా లాలా చెరువు జెడ్పీ హైస్కూల్లో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ కీర్తి చేకూరి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ కీర్తి అక్కడ వసతి గదులు, తాగునీరు, భోజనం, భద్రత, శుభ్రత వంటి అంశాలను వివరంగా సమీక్షించి తగిన సూచనలు జారీ చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వసతి, రాత్రి భోజనం, ఉదయం అల్పాహారం, అలాగే విజయవాడ ప్రయాణానికి బస్సు సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బస్సుకు ఒక పర్యవేక్షకుడిని నియమించి, ప్రయాణం ప్రారంభం నుండి తిరిగి వచ్చే వరకు సమన్వయం జరగాలన్నారు. వసతి కేంద్రాల్లో రాత్రి సమయంలో విద్యుత్, వైద్య సహాయం, అత్యవసర సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు. జిల్లా నోడల్ అధికారులకు అభ్యర్థుల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థుల అభిప్రాయం వారి మాటల్లో .. - అభ్యర్థి అభిప్రాయం - కోట నందూరుకు చెందిన జి. సుందరరావు వ్యాయామ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పోస్టింగ్ ఉత్తర్వులు అందుకోవడం తనకు జీవితంలో మరచిపోలేని అనుభూతిగా మిగిలిపోతుందని తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులు అందరితో కలిసి ఒక బృందంగా ఏర్పడి విజయవాడకు వెళ్లడం తనకు ప్రత్యేకమైన అనుభవమని, ఈ ప్రయాణం ఒక మరుపురాని తీపి జ్ఞాపకంగా నిలిచిపోతుందని సుందరరావు పేర్కొన్నారు



## ఆరెంపులలో ఆనందోత్సవం, పొంగులేటి క్రీమ్ కలర్ కుర్తా పైజామా ప్రత్యేక ఆకర్షణ





ఖమ్మం రూరల్ , నేటి శుభోదయ ::: ఆరెంపుల గ్రామం బుధవారం పండుగ వాతావరణం లో కళకళలాడింది. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గుమ్మాల వద్ద పూలతోరణాలు... ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు... గృహాల చుట్టూ వినిపించిన మంగళధ్వానాలు కొత్త జీవితానికి సంకేతాలు వెలిగించాయి. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఈ గ్రామంలో గృహ ప్రవేశాలు ఘనంగా జరగగా... ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాకతో ఉత్సవం మరింత ఉప్పొంగింది. ఈ వేడుకలో మంత్రి పొంగులేటి వస్త్రధారణ ప్రత్యేక ఆకర్షణగా అందరి చూపులను కట్టిపడేసింది. ఆయన ధరించిన క్రీమ్ కలర్ కుర్తా పైజామా అందరి దృష్టిని తనవైపు తిప్పేసింది. గ్రామస్తులు "పొంగులేటి శీనన్న సాదాసీదా స్టైల్ ఎంత బాగుందో!" అంటూ చర్చించుకున్నారు. కొత్తగా గృహ ప్రవేశం చేసుకున్న వారందరికీ మంత్రి పొంగులేటి అభినందనలు తెలిపి... పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

## అర్చకులను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు గోటికర్ కిషన్ జీ




మంథని, సెప్టెంబర్-24 (నేటిశు భోదయ): శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం మంథనిలో బుధవారం ఉదయము అర్చకులు వర ప్రసాద్ దంపతులను ప్రముఖ కాంగ్రెస్ నాయకులు గోటికార్ కిషన్ జి నూతన వస్త్రములు పూలు పండ్లు సమర్పించి ఘనంగా సత్కరించడం జరిగినది. కిషన్ జి గతంలో శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయ అర్చకులు సంజీవ్, రాజన్న దంపతులను ఈ విధముగానే సత్కరించడం జరిగినది. భగవంతునికి భక్తునికి మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తూ సేవలు అందిస్తున్న అర్చకులను కిషన్ జి ఈ విధముగా సత్కరించడం పట్ల మంథని పట్టణవాసులు కిషన్ జి ని అభినందిస్తున్నారు.

## భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు స్వాగతం పలికిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




విజయవాడ, సెప్టెంబర్ 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ దర్శనం, విజయవాడ ఉత్సవ్ 2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయమునకు చేరుకున్నారు. భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. తొలుత ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుగవర్నర్ ను స్వాగతించారు. ఎమ్మెల్యే రాముతో పాటుగా ఏపీలోని మంత్రులు, ఉన్నతాధికారులు, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. విమానాశ్రయంలో పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన భద్రత బలగాల నడుమ ప్రత్యేక వాహనంలో రోడ్డు మార్గాన్న విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

## ఈ నెల 26న చలో కందుకూరు లో జర్నలిస్ట్ మహాసభ

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడవ మహాసభను జయ ప్రదం చేద్దాం

### టిడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్ బ్లాక్ సభ్యులు కాలే శేఖర్



నేటిశుభోదయ తలకొండపల్లి : తలకొండపల్లి జర్నలిస్టుల ఐక్యతను, కలం వృత్తి గౌరవాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ఉండాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్ బ్లాక్ సభ్యులు కాలే శేఖర్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్ బ్లాక్ సభ్యులు కాలే శేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్తు సంక్షేమ పథకాలు, నైతిక విలువల పరిరక్షణలపై చర్చకు వేదికగా నిలుస్తుంది. జర్నలిస్టుల సమస్యలు, జర్నలిస్టుల భద్రత హక్కులు,వేతనాల సమర్థత ఉద్యోగ భద్రత,వృత్తి నైతికత సమాజంపై బాధ్యతల పరిరక్షణ,తదితర అంశాలను చర్చించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున తరలిరావాలని జర్నలిస్టు చలో కందుకూరు అంటూ జర్నలిస్టులందరినీ సమూహబద్ధంగా పాల్గొనాలని, మన ఐక్యతను,శక్తిని చాటుదామని పిలుపునిస్తూ. ఈ నెల26న కందుకూర్ లో మహాసభలో పాల్గొనడం ద్వారా జర్నలిస్టులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవచ్చు.ప్రభుత్వ ప్రతినిధుల ముందు వృత్తి పరిస్థితులను ముందుగా తెలియజేయవచ్చును.జర్నలిస్టుల ఐక్యతే వారి శక్తి,ఈ మహాసభలో పాల్గొని సమస్యలపై ఏకమై మాట్లాడితే,భవిష్యత్తులో వృత్తి మరింత బల్ల పడుతుందని తెలపడం జరిగింది.

## దేశవ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు జీఎస్టీ భారం పడకుండా తగ్గించినందుకు ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

### ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.




రాజేంద్రనగర్,సెప్టెంబర్24(నేటి శుభోదయ):పేద మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తువులపై జీఎస్టీ శాతం తగ్గించడం హర్షించదగ్గ విషయమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేదలపై పన్ను భారం పడకుండా జివిస్టి తగ్గించడంతో తగ్గింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల




పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ పన్ను భారం తగ్గించడంతో సామాన్యులకు లబ్ధి చేకూరిందో వివరించడంలో భాగంగా పాదయాత్ర చేస్తూ దుకాణాలో కిరాణా షాప్,జివిస్టి తగ్గించడంతో చేకూరిన ప్రయోజనాలను షాపు ఓనర్స్ కి అవగాహన కల్పిస్తూ వివరించడం జరిగింది.యజమాన్యాలు,ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు.




నరేంద్ర మోడీ ధైర్యం చూసి మూడేళ్లు జీఎస్టీ పై అధ్యయనం చేసి పేదలకు ధరలు అందుబాటులో ఉండేలా చేశారు అని పేర్కొన్నారు.ఒకప్పుడు సెల్ ఫోన్లు ఏసీలు కార్లు ఏవి కావాలన్నా ఇతర దేశాల నుంచి తెచ్చుకునే వాళ్ళం..మోడీ వచ్చిన తర్వాత మన యువశక్తి మేధాసంపత్తులను వినియోగించుకుని మేకిన్ ఇండియా-మేడ్ ఇన్ ఇండియా అని నినాదానికి పరిమితం కాకుండా ఇక్కడే అన్ని




వస్తువులు తయారు చేసే విధంగా మార్చారన్నారు.11ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ నాలుగో ఆర్థిక వ్యవస్థగా వచ్చింది అన్నారు.ఇది మూడోవ ఆర్థిక వ్యవస్థగా వ్యవస్థగా ఎదగాలని మోడీ కలలు కంటున్నారని అన్నారు. మనమందరం కూడా తోడ్పాటు అందించాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,రావుల భాస్కర్,బుచ్చి రెడ్డి,కొమరయ్య,సంతు గౌడ్,మాజీ డివిజన్ అధ్యక్షుడు అడిగే జనార్ధన్,తలారి చిన్నా,శ్రీకాంత్ రెడ్డి,అడికే మహేందర్,అడికే రాజు,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి,అంజమ్మ,వినయ్ రెడ్డి,మజర్,ప్రభుదాస్,వెంకట రమణ గుప్తా,ఎన్ను శంకర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,నరసింహా రెడ్డి,గోపాల్ నాయక్,ఎల్వి రెడ్డి,హనుమంత్ రెడ్డి కుర్మయ్య,షకీల్, సచిన్,శివ, ఉత్తం,యాదగిరి,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# దసరా కానుకగా కనీసం రెండు డిఎలను ఇవ్వండి

### తక్షణమే పి.ఆర్.సి. కమిషనర్ నియామకం చేపట్టాలి... ఉద్యోగుల అసంతృప్తి అర్థం చేసుకోండి.

### ప్రభుత్వ స్పందన లేకపోతే ఉద్యోగ సంఘాలకు ప్రత్యామ్నాయ మార్గమే శరణ్యం.

### ఏపీ జేఏసీ చైర్మన్, ఎ. విద్యాసాగర్, (ఏపీఎన్జీజీవో) సెక్రెటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్, (యుటిఎఫ్)




విజయవాడ, సెప్టెంబర్ 24 ( అజయ్ నారగాని - నేటి శు భోదయ ) రాష్ట్ర పురోభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పరిశ్రమలు, సాంకేతిక రంగాల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అయితే వారి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ఏపీ ఎన్జీజివో జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీ జిఓ హోమ్ లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. దసరా కానుకగా కనీసం రెండు డి.ఎ.లను ఉద్యోగులకు ఇచ్చేలా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు అనేక విధాల నష్టపోయారని, ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వానికి ఏడాదిన్నర కాలం సహకరించినప్పటికీ సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు రు.27,000 కోట్ల బకాయిలు ఉంచిందన్నారు. నూతన ప్రభుత్వం కొంత బకాయలు చెల్లింపు జరిపినప్పటికి ఉద్యోగులకు సంబంధించిన సమస్యల్లో సింహభాగం అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం నాలుగు డి.ఏలు పెండింగ్లో ఉండగా తక్షణమే దసరా పండుగకు డి.ఎ. ప్రకటించి ఉద్యోగులకు తాత్కాలిక ఉపసమనం కల్పించాలన్నారు. ఉద్యోగుల వేతనాలపై నియమించాల్సిన పిఆర్సి కమిషన్ కాలపరిమితి 25 నెలల కాలం జరిగినప్పటికీ పి.ఆర్.సి కమిషనర్ ని నియమించకపోవడం శోచనీయమని, ఇంతవరకు రాష్ట్ర చరిత్రలో ఇటువంటి సందర్భం తలెత్తలేదన్నారు. ఎప్పుడైనా పిఆర్సి ఫిట్మెంట్ కోసం పోరాడిన సందర్భాలు ఉన్నాయి, కానీ పిఆర్సి కమిటీ కోసం పోరాడాల్సిన పరిస్థితి ఇంతవరకు లేదని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కనీసం ఆర్థికేతర ఇబ్బందులు లేని హెల్త్ కార్డులను సక్రమంగా వినియోగించుకునే పరిస్థితి లేదన్నారు. వైద్య సేవలు సక్రమంగా అందడం గగనంగా మారిందన్నారు. ఉద్యోగులు ప్రతి నెల 300 రూపాయలు కడుతున్నప్పటికీ వైద్య సేవలు ఎన్ని సంవత్సరాలైనా అందకపోవడంశోచనీయమన్నారు. ముఖ్యమంత్రి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా పదవీ విరమణ చేస్తున్న వారి పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉందని, పదవి విరమణ చేసి నాలుగు సంవత్సరాల అయినా కూడా చెల్లింపులు జరగకపోవడం శోచనీయమని, గ్రాటిట్యూటీ విషయంలో సరెండర్ లెవెల్ విషయంలో మిగిలిన వాటి విషయంలో ఉద్యోగులతో పాటు పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వారికి రావలసిన వాటిని అన్న వారికి జమ అయ్యేటట్లు చూడాలని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నామన్నారు. ఇలాంటి అంశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎంతో అనుభవం ఉందన్నారు. ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారాన్ని అందిస్తున్నామని, ప్రభుత్వం కూడా పరిస్థితి అర్థం చేసుకుని ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరారు. ఏపీ జెఎసి సెక్రటరీ జనరల్ కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కరోనా సమయంలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు పంచాయతీ రాజ్ శాఖలో కూడా అమలు చేయాలన్నారు. దసరా పండుగను నిజమైన పండుగగా ఉద్యోగులు జరుపుకునేట్లు చూడాలని కోరారు. ఏపీ జెఎసి ద్వారా ఉద్యోగులకు మరింతగా సేవలందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల మండలాల జేఏసీల్ని అక్టోబర్ నెలలోపునర్వ్యవస్థీకరిస్తున్నా మన్నారు. అక్టోబర్ నాటికి నూతన జేఏసీ కమిటీలు ఏర్పడతాయని తెలిపారు. అక్టోబర్ నెలకి జేఏసీ రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల మీద ముందుకు రాని పక్షంలో ఏపీ జెఎసి ముందు వేరే ప్రత్యామ్నాయం ఏమీ లేదని పోరాటమే ప్రత్యామ్నాయమన్నారు. కార్మిక పని గంటల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన బిల్లు ఉద్యోగులను కార్మికులను ఇబ్బంది పెడుతుందని, యాజమాన్యాలు మరింత దూకుడుగా వ్యవహరిస్తాయని, కనుక పని గంటల పెంపు విధానాన్ని ఏపీ జెఎసి వ్యతిరేకిస్తోందన్నారు. ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా నూతన పి.ఆర్.సి కమిషనర్ నియామకం,పెండింగ్ డి.ఏల విడుదల అంశంలో కార్యాచరణ, ఉద్యోగుల బకాయిలను వేగవంతంగా చెల్లించేందుకు స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. క్వాంటం పెన్షన్ విధానంలో మార్పులు చేసి పెన్షనర్లకు న్యాయం చేయడంతో పాటు ఉద్యోగుల హెల్త్ కార్డులు అమలు అయ్యే విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న కీలక పోస్టులను త్వరగా భర్తీ చేయడంతో పాటుగత ప్రభుత్వం తెచ్చిన యాక్ట్ 30 లో భాగంగా మిగిలిన 7,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్ల కల్పన, ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల పాఠశాలల వయో పరిమితిని 62 సంవత్సరాలకు పెంపు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలలో అర్హులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏపీఎన్జీజీవో ప్రధాన కార్యదర్శి డి.వి రమణ, జేఏసీ సంఘాల నేతలు డి. వెంకటేశ్వర్లు (రాష్ట్ర పెన్షనర్ల సంఘం), రఘునాథరెడ్డి (ఎస్ టి యు), జి. హృదయ రాజు (ఏపీటీఎఫ్1938), సిహెచ్. మంజుల (ఏపీటీఎఫ్ 257), బండి శ్రీనివాసరావు (ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్), ఎన్. చంద్రశేఖర్ (నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘం),యం. కృష్ణ ప్రసాద్, ఏపి.రిజిస్ట్రేషన్ %ఽ% స్టాంప్స్ డిపార్టుమెంటు ఎంప్లాయిస్ అసోసియేషన్, పాము శ్రీనివాసరావు (రాష్ట్ర ఖజానా ఉద్యోగుల సంఘం), పి. రమేష్ (ఏపీ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎన్జీవోస్ అసోసియేషన్), వైవిడి. ప్రసాద్ (ఏపీ పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్), బి. జానకి, (ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్), వేణు మాధవరావు (ఏపీ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్), టి. కృష్ణ కిషోర్ (ఏపీ ఐటిఐ అండ్ డి ఎల్ టి సి స్టాఫ్ అసోసియేషన్), ఆర్.బి. పెద్దిరాజు (ఏపీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్), ఎస్.ఎస్.ఎల్. సోమయాజులు (ఏపీ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్), వి. కృష్ణ (ఏపీ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం), షేక్ మహమ్మద్ జానీ పాషా (గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం), సి. మరియదాసు తదితరులతో సహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి మహిమను స్మరింపచేసే ఆధ్యాత్మిక ఉత్సవాలే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్

### పట్టణంలోని విజయనగర్ కాలనీ,ఆర్టీసీ కాలనీలో అమ్మవార్లకు ప్రత్యేక పూజ,అన్నదానవితరణలో రవీందర్ యాదవ్.



షాద్నగర్,సెప్టెంబర్24(నేటి శుభోదయ):దుర్గాదేవి అమ్మవారి మహిమను స్మరింపజేసే ప్రత్యేక ఉత్సవాలు దసరా పర్వదిన అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అని బీఆర్ఎస్ సీనియర్ నేత వై.రవీందర్ యాదవ్ అన్నారు.బుధవారం షాద్ నగర్ పట్టణంలోని విజయనగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాల వద్ద అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మండపాల ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం మాట్లాడారు.తెలంగాణ ప్రజల అత్యంత



ప్రాముఖ్యత కలిగిన పర్వదినమైన దసరా పండుగను పురస్కరించుకొని పది రోజులపాటు అమ్మవారిని దుర్గాదేవి రూపంలో కొలవడం మన ప్రాంత ప్రజల సంప్రదాయమని,శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని ప్రత్యేకంగా పూజించడం వల్ల సకల శుభాలు కలుగడంతో పాటు మనశ్శాంతి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు.శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక పర్వదినమే కాకుండా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా అమ్మవారి ముందు బతుకమ్మ,కోలాటం వంటి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని,అన్ని వర్గాల ప్రజలు ఉత్సవాలలో పాల్గొని భక్తిని చాటడం మన హిందూ ధర్మానికి నిదర్శనమని అన్నారు.అమ్మవారి ఆశీస్సులు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని,అమ్మవారి కృప దయతో పాడి పంటలు పుష్కలంగా పండి తెలంగాణ ప్రజలు సంతోషంగా జీవించే విధంగా అమ్మవారి దయ ఉండాలని వేడుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీనరసింహ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు యుగంధర్,కానుగు అనంతయ్య,పిల్లి శేఖర్,నంద కిషోర్,జూపల్లి శంకర్,చెట్ల నరసింహా,సుధీర్,నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్,వీరేశం గుప్తా,రవి యాదవ్,భిక్షపతి,హరి గౌడ్,శరణప్ప,నవీన్, భువనేశ్వర్ రెడ్డి,శేఖర్,గుండు అశోక్,నవీన్ పులిజాల,నిజాం, సుమధీర్, ఆంజనేయులు,శ్రీకాంత్,రాజశేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందించడమే లక్ష్యం

### సర్పంచ్ దాసరి విజయకుమార్



అవనిగడ్డ, సెప్టెంబర్ 24 ( అజయ్ నారగాని - నేటి శు భోదయ ) ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు మంచినీటి ట్యాంకును క్లోరినేషన్ వేసి శుభ్రపరుస్తున్నట్లు పులిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు.బుధవారం పంచాయతీ పరిధిలోని మంచినీటి ట్యాంకును శుభ్రపరిచిన అనంతరం మాట్లాడారు.పంచాయతీ ఈవో బి.అనిత ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ కు లిక్విడ్ క్లోరినేషన్ చేసి ట్యాంకును శుభ్రపరచి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య ఇబ్బందులు లేకుండా చేయడం కోసం గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారు ఇబ్బంది పడకుండా ప్రతివారం శుభ్రపరచడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య ఏమైనా ఉన్న తెలుపవలసిందిగా గ్రామ ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభు ప్రభాకర్ ,ఏఎన్ఎం సునీత,ఆశ వర్కర్ నిర్మల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ సినీ హీరో సుమన్ ను కలిసిన షాద్నగర్ కుంగ్ ఫు కరాటే మాస్టర్లు విద్యార్థులు

### సినీ హీరో సుమన్ ను సన్మానించిన న్యూ పవర్ కుంగ్ ఫు నంది అవార్డు గ్రహీత మాస్టర్ అహ్మద్ ఖాన్,జపాన్ కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్




షాద్నగర్,సెప్టెంబర్24(నేటి శుభోదయ):న్యూ పవర్ కుంగ్ ఫు నంది అవార్డు గ్రహీత అహ్మద్ ఖాన్ మాస్టర్,కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ హీరో సుమన్ ను కలిసిన విద్యార్థి,విద్యార్థినిలు ఘనంగా శాలువాతో సన్మానించిన మాస్టర్లు.ఈ కార్యక్రమంలో సినీ హీరో సుమన్ చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సినీ హీరో సుమన్ మాట్లాడుతూ..బాలబాలికలకు కుంగ్ ఫు,కరాటేలు ఆత్మ రక్షణకై ఎంతో ఉపయోగపడతాయని మానసిక శారీరక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని కలిగిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కరాటే,కుంగ్ ఫులో తమ పిల్లలకు నేర్పించడానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ నంది అవార్డు గ్రహీత మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ),జపాన్ కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక

### ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ

### ఘనంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో నానే బియ్యం బతుకమ్మ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక అని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో నానే బియ్యం బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు



ప్రతీకగా ఘనంగా నిర్వహించారు. నాల్గవ రోజు బుధవారం సాయంత్రం పూల పండుగ బతుకమ్మ వేడుకలలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో పూలతో పేర్చిన బతుకమ్మలతో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్, మెప్మా,



మునిసిపాలిటీలకు చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి, బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో సందడి చేస్తూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ పూలను కొలిచే పండగ అని అన్నారు. మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయతను, పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అని తెలిపారు. ఈ వేడుకల్లో నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంప్రదాయ ప్రతీక బతుకమ్మ పండుగ





ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బతుకమ్మ సంబరాలు పోస్టర్ ను ఖమ్మం జిల్లా కలెక్టర్ దూరిశెట్టి అనుదీప్ ఆవిష్కరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని గెజిటెడ్ అధికారులు బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకోవాలని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగానికి ఖమ్మం జిల్లా నుండి ఎన్నికైన పి సుధ రాణి వైస్ కో చైర్ పర్సన్, గంగవరపు ఉషశ్రీ, వైస్ చైర్ పర్సన్ విజయ కుమారి వైస్ చైర్ పర్సన్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు, మహిళ గెజిటెడ్ అధికారులు సరళ, ఉదయశ్రీ, స్వాతి, లావణ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## మంథని లో నేడు రెడ్డి సంఘం బతుకమ్మ వేడుకలు

### మంథని రెడ్డి సంఘం అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి



మంథని, సెప్టెంబర్- 24 (నేటి శుభోదయ) : మంథని లో నేడు రెడ్డి సంఘం బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు మంథని రెడ్డి సంఘం అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం మంథని రెడ్డి సంఘం అధ్వర్యంలో ఉదయం 11 గంటలకు రెడ్డి సంఘం భవనం వద్ద బతుకమ్మ పేరువబడునని, రెడ్డి సంఘం సభ్యులు ఎవరికి చేతనైన పువ్వులు, చేతనైన సహాయం చేసి మన రెడ్డి సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మను విజయవంతం చేయగలరని సురేందర్ రెడ్డి కోరారు.

### భారత ఉపరాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికిన

## రాష్ట్ర గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్




గన్నవరం, సెప్టెంబరు 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ దర్శనం, విజయవాడ ఉత్సవ్ 2025 కార్యక్రమం ముగించుకుని తిరుపతికి తిరుగు ప్రయాణమైన భారత ఉపరాష్ట్రపతి దంపతులు సీపీ రాధాకృష్ణన్ ఆర్ సుమతి లకు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎస్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం సాయంత్రం 6:50 గంటలకు భారత ఉపరాష్ట్రపతి ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి తిరుపతికి తిరుగు ప్రయాణమయ్యారు.కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్, రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జీవీజీ అశోక్ కుమార్, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, రాజ్యసభ సభ్యులు సాన సతీష్, గుడివాడ, పామర్రు, పెడన నియోజకవర్గాల శాసనసభ్యులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ల రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, జీ లక్ష్మిశ, జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు భారత ఉపరాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికారు.



## 'నిమ్మల' వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే 'బత్తుల బలరామకృష్ణ' దంపతులు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో అత్యంత ఘనంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ వేడుకలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, జనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి 'నిమ్మల' కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసారు. వారికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కాంస్య విగ్రహాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి పలువురు రాష్ట్ర ప్రముఖులు, ముఖ్య నేతలతో 'బత్తుల' దంపతులు, కుటుంబ సభ్యులు కొద్దిసేపు గడిపారు. ఈ శుభ కార్యక్రమములో పాల్గొన్న రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును ఆత్మీయంగా పలకరించారు. అలాగే ఇతర సహచర ప్రజాప్రతినిధులతోనూ కొంతసేపు ముచ్చటించారు.



## దుర్గామాత దీవెనలతో అంతా మంచి జరగాలి

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్



షాద్ నగర్,సెప్టెంబర్24(నేటి శుభోదయ):దుర్గామాత దీవెనలతో ప్రజలందరికీ మంచి జరగాలని అన్నారు.పాత మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర దుర్గామాత మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం.తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదారం కృష్ణ,యాదగిరి చారి,గురుకుంట గణేష్, పరంధాములు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో దుర్భర పరిస్థితి

### గ్రామాలలో వీధిలైట్లు వెలగక కారు చీకట్లో కాలం గడుపుతున్న ప్రజలు
### పారిశుద్ధ్యం అస్తవ్యస్తం
### అనారోగ్య పాలవుతున్న ప్రజలు
### విజృంభిస్తున్న దోమలతో విష జ్వరాల బారిన ప్రజలు ఆరోగ్యం
### గ్రామపంచాయతీలకు నిధులు లేక చేతులెత్తేసిన పంచాయతీ కార్యదర్శులు
### వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోతే ప్రమాదంలో పల్లెల్లో ప్రజల బ్రతుకులు



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: అన్నీ ఉండి అల్లుడు నోట్లో శని అనే చందంగా మారింది నేడు పల్లెల పరిస్థితి. ప్రజా పాలన



పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వారిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలపరుస్తూ ముందుకు పోతున్న సందర్భంలో గ్రామాల్లోని సమస్యలు తిష్ట వేసి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారటంతో ప్రజల జీవితం నేడు దుర్భరంగా మారింది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు ఏమో. ఏ పల్లె చూసినా ఏముంది కారు చీకట్లు తప్ప అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. వీధి దీపాలు వేయటానికి కూడా గ్రామ పంచాయతీలు వద్ద నిధులు లేకపోవడంతో గ్రామ సెక్రటరీలు చేతులెత్తేసినట్లు ప్రజల వాపోతున్నారు. అరకొరగా వచ్చే ఇంటి పనులతో వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. కానీ కొన్ని వీధులలో వీధిలైట్లు లేక చీకట్లో కమ్ముతున్నాయి. మరో పక్కన పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండటంతో దోమలు విపరీతంగా చేరి అనేక రోగాలకు దారితీ స్తుంది పల్లెలన్నీ పట్నం వైపు పరుగులు పెడుతున్నారు ఏ ప్రైవేట్ ఆసుపత్రి చూసిన రోగులతో కిటకిటలాడుతున్నాయి. విష జ్వరాలతో సీజనల్ వ్యాధులతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని గ్రామాలకు సరిగా తాగునీరు కూడా అందట్లేదని ప్రజలు గద్గోలు పెడుతున్నారు. గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం పూర్తయి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేటికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లోని ఎక్కడ సమస్యలు అక్కడే పడగా పడి ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. వర్షాకాల సీజన్ వల్ల కలుషితమైన నీరుతో సిజనల్ వ్యాధులు ప్రబలుతుంటే మరోపక్క వీధిలైట్లు లేక చీకట్లో జీవితాలు గడపవలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఎటు చూసిన సమస్యలే ఉన్నాయని స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు అయితే తప్ప గ్రామాలలోని ఎక్కడ సమస్యలు అక్కడే ఉంటాయని కాబట్టి వెంటనే తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం గ్రామాల్లో ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



### వైసీపీ అధినేత, మాజీ సీఎం

## వైయస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన

### నరసాపురం పార్లమెంటరీ పరిశీలికులు ముదునూరి మురళి కృష్ణంరాజు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, (నేటి శుభోదయ) వైసిపి అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వక కలిసిన నరసాపురం పార్లమెంటరీ పరిసలేకులు ముదునూరి మురళి రాజు



అనంతరం తాడేపల్లి వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పీఏసీ మెంబర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు, రామచంద్రపురం నియోజకవర్గం ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రీ పాపారాయుడు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సమకాలీన రాజకీయ అంశాలు, ప్రజాసమస్యలు తదితర అంశాలపై పార్టీ నేతలతో జగన్ చర్చించారన్నారు. అనంతరం వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌ను లాంచ్ చేశారు. అన్యాయానికి గురవుతున్న వైసీపీ కార్యకర్తల కోసమే ఈ డిజిటల్ బుక్ అంటూ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు అన్నారు. శ్రేణులకు పార్టీ నేతలు అండగా ఉండి ఈ యాప్ ద్వారా సమస్యలను నమోదు చేయించాలని సూచించారన్నారు. అక్రమ కేసులు, అధికార పార్టీ నాయలకు వేధింపులు, స్థానిక సమస్యలను ఈ యాప్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని పార్టీ నాయకులకు సూచించారని వారు తెలిపారు

## నవంబర్ 19 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి జ్యోతి

ఖమ్మం, నేటి శుభోదయ ::: నవంబర్ 19 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు యుఎస్ఏ, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యు.కె., సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, టోఫెల్, ఐఈఎల్టిఎస్., జి.ఆర్.ఈ., జి మ్యాట్, పిటిఈ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయం లో ప్రవేశం పొంది ఉండాలని, వయస్సు 35 సంవత్సరాలకు మించరాదని తెలిపారు . ఆసక్తి గల ఖమ్మం జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepass.cgg.gov.in ద్వారా నవంబర్ 19 లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న వైద్య సేవలుప్రతి ఒక్కరూ సద్వినియో చేసుకోవాలి




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): కూటమి ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా అందిస్తున్న వైద్య సేవలను, అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల కొండలరావు (నాని) అన్నారు. ప్రత్తిపాడు సచివాలయం 1 వద్ద బుధవారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం వైశ్య శిబిరాలు) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను మహిళలు,గర్భిణీలు,చిన్నారులకు ఆరోగ్యతోపాటు పోషణ అందించేందుకు ఉపయోగపడుతుందని దీనిని మహిళలు వినియోగించుకోవాలన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ గీతా సుధ మహిళలకు, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, వైద్య సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## కాకరవాయి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

### దేవి శరన్నవరాత్రోత్సవముల సందర్భంగా అన్నదాన కార్యక్రమం.



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 24 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల పరిధిలోని



కాకరవాయి లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవముల భాగంగా శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అమ్మవారికి ప్రతేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నమ్మన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత నల్లగట్టు శ్రీనివాస్ స్వప్న దంపతులు అన్నదాన ధాత గా భాష పొంగు రవి లక్ష్మీ దంపతులు కమిటీ సభ్యులు నల్ల గట్టు నవీన్, నల్లగట్టు వేణు, నల్లగట్టు రాజు, నల్లగట్టు మధు, నల్ల గట్టు నిఖిల్, నల్లగట్టు నగేష్, నల్లగట్టు శ్రీను, నల్లగట్టు నాగయ్య, నల్లగట్టు జనార్ధన్, నల్లగట్టు దయాకర్, నల్లగట్టు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి వేణు, జక్కంపూడి రాజా ని కలిసిన ముద్రగడ గిరిబాబు





కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ అధ్యక్షతన తాడేపల్లి లో జరిగిన సమీక్ష సమావేశానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష సమావేశం అనంతరం ముద్రగడ గిరి బాబు తాడేపల్లి లో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుని, వైసిపి రాష్ట్ర యువజన అధ్యక్షులు జక్కంపూడి రాజాని కలిశారు. చెల్లుబోయిన వేణు, జక్కంపూడి రాజా తో గిరిబాబు పార్టీని బలోపేతం చేయడంపై చర్చించారు. యువజన అధ్యక్షులు జక్కంపూడి రాజా ప్రత్తిపాడు నియోజకవర్గంలో త్వరలోనే యువజన అనుబంధ విభాగాల కమిటీలను పూర్తి చేయాలని గిరిబాబుకు సూచించారు.

## మనం ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరు

### 'డేర్ టూ డ్రీమ్' శిబిరం ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




మంథని/ మేడ్చల్, సెప్టెంబర్-24 (నేటి శుభోదయ) : యువతలో అపారమైన శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని, వారిని మనం ప్రోత్సహిస్తే అద్భుతాలుసృష్టించగలరని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ సిఖ్ సొసైటీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా తూంకుంటలోని అలంకృత రిసార్ట్‌లో 'డేర్ టూ డ్రీమ్' పేరిట సిఖ్ యువత కోసం ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఆలోచనలకు, ఆకాంక్షలకు పరిమితులు పెట్టుకోవద్దని ఈ సందర్భంగా యువతకు దిశా నిర్దేశం చేశారు. కలలు కనడం ఎంత ముఖ్యమో, వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడటం కూడా అంతే ముఖ్యమన్నారు. గెలుపోటముల గురించి ఆలోచించొద్దని, లక్ష్యాన్ని చేరుకునే వరకూ పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నించాలని సూచించారు. కృషి, పట్టుదల లేకుండా ఏ కల సాకారం కాదన్నారు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా, నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సిఖ్ సొసైటీ ప్రతినిధులు తేజ్ దీప్ కౌర్, గగన్ కోహ్లీ, సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం తెలంగాణ భవన్ లో బతుకమ్మ వేడుకల్లో
# పాల్గొన్న ఎం పి వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం లో బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వారితో పాటు ఖమ్మం నగర ప్రముఖులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం, బమ్మెర రాంమూర్తిలు తదితర ప్రముఖులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి, బతుకమ్మలను తలపై పెట్టుకుని ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన
## సిఎం నారా చంద్రబాబు నాయుడు



తిరుపతి, నేటి శుభోదయ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరపున కుటుంబ సమేతంగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తి శ్రద్ధలతో పట్టు వస్త్రాలు శ్రీవారికి సిఎం నారా చంద్రబాబు నాయుడు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు, కుమారుడు నారా లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# "పిల్లలు కాదు- పిశాచాలు"
## "భవిష్యత్తు కాలానికి తలనొప్పులు"
## "తల్లి దండ్రులకు శాపగ్రస్తులు"
## సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: 'పిల్లలు కాదు పిడుగులు' అని పెద్దలు ముచ్చటగా అలనాటి సామెత మాట. కాని ఈ నాటి పిల్లలు పదోతరగతి పూర్తి చేసిన నాటినుండి వాడు జీవితం లో సెటిల్ అయ్యేవరకు కొందరు పిల్లలు తల్లిదండ్రులకు పిడుగులు కాదు పిచాచులుగా తయ్యారు అవుతున్నారు. సమాజానికి, కన్నతల్లిదండ్రులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అటు సామాజంలో ఇటు కుటుంబం లో కునుకు లేకుండా చేస్తున్నారు. పిల్లల పెంపకం తో పనిలేకుండా చిన్న నాటినుండి నేర ప్రవృత్తి తో పెరుగుతున్నారు చుట్టూఉన్న వారి పరిసరాల ప్రభావం , స్వేచ్ఛగా జీవించే వెసులు బాటు, భౌషత్ అవసరాలకు సరిపడా ఆర్థిక వెసులుబాటు కుటుంబానికి కలిగి ఉండటం ఇదిఅవసరం అని తెలిసేలోపే పిల్లలకు తల్లిదండ్రులు సర్దుబాటు చేయడం వలన పిల్లలకు తన అవసరం ఏమిటో తెలియకుండా పోతుంది. పిల్లలను తీక్షణంగా గమనిస్తే తప్ప వారు తప్పటడుగులు వేస్తున్నారు అనే విషయం గమనించ లేనంతగా ఉంటున్నారు. ఎవరి స్థాయిలో వారికి చెడిపోవడానికి ఆ కుటుంబ వెసులుబాటు లేదా అవసరానికి సమకూర్చగలిగిన స్తోమత,వారికి కావలిన సాదనాలు అవసరం లేక పోయినా బండి,సెల్లు,కారు, డబ్బు, విలాసవంతమైన ఇల్లు, పల్లెల్లో రాజకీయ నేపథ్యంతో కూడిన వాతావరణం ఇలా ఒకటి అనికాదు తొందరగా చెడిపోవడానికి కావలసిన ప్రతీఒక్కసాదనాలు అందుబాటులో ఉంటున్నాయి. ఇది చేయవచ్చు చేయకూడదు అని ఆలోచన శక్తి లేకుండా స్నేహం ఇంటర్ నెట్, హర్రర్ చిత్రాలు, యూటూబ్ లో ఎక్కువ సమయం పలుకారణాలు వారికి దగ్గర గా ఉన్నాయి వాటితో గడపటానికి ఎక్కువ ఇష్టపడతారు. ఉమ్మడి కుటుంబాలు గా లేకపోవడం, అడిగిందే తడువుగా తల్లిదండ్రులు ఇవ్వడం ఆహార అలవాట్లు,చిరుతిండ్లకు అలవాటు పడటం ఒకటి కి ఇంకొకటి తోడుగా పిల్లల ఆలోచనలు రూపాంతరం చెందుతున్నాయి. మత్తుపానీయాలు, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలు సైతం తల్లి దండ్రుల కంటపడకుండా అలవాటు చేసుకొని ఆమైకంలో తప్పులు చేసి తల్లిదండ్రులకు తలనొప్పులు తెచ్చి కుటుంబం వీదిన పడేలా చేస్తున్నారు. జీవితంలో స్థిరపడటానికి కావాలిసిన మార్గాలకంటే విలాసవంతమైన జీవితం,ఇదే ప్రపంచం అని భ్రమించి ఇటు సమాజాన్ని అటుకుటుంబాని మతి భ్రమించేలా చేస్తున్నారు. క్రిమినల్ మైండ్ తో అనునిత్యం నేరపూరితమైన జీవితంలో మునిగి పోతున్నారు. జీవితం గురించి కుటుంబం గురించి ఆలోచన లేకుండా మూడు పదుల వయస్సు దాటుతున్నా ఉద్యోగం, పెండ్లి, సోసైటి కుటుంబ భాద్యత మరిచి ముప్పేట మూడుపూటలు తిని కన్న తల్లి దండ్రులకు భారంగా మారుతున్నారు. కన్ననేరానికి భరించక తప్పదు అన్నట్టుగా తల్లి దండ్రులకు శాపగ్రస్తులు గా కొందరు యువత సమాజానికి, కుటుంబానికి భారంగా తయ్యారు అవుతున్నారు. కొందరికి ఆకలి, అవసరం అనేది లేకుండా తిరుగుతున్నారు. చేసి బ్రతుకటానికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదు. వళ్ళువంచి పనిచేస్తే పలు మార్గాలు యువత కాళ్ళదగ్గరకు వస్తాయి. కాని పనిచేసి బ్రతికే అవసరం లేకుండా పోతుంది ఈ నాటి కొందరి యువతకు ఆర్థికంగా వెసులుబాటు కలిగి ఉండటం, మధ్యతరగతి చిన్నకుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ నిత్యఅవసర వస్తువులు, పింఛను, వ్యవసాయ,కార్మికుల జీవనోపాధి పథకాలు, ఆర్థిక వెసులుబాటు కొరకు ఓట్ల భయంతో రాజకీయ నాయకులు అందిస్తున్న తాయిలాలు ప్రభుత్వ స్కీముల రూపంలో పనిచేయకుండా యూవత సోమరితనాన్ని పెంచే ప్రభుత్వ పథకాలు రేపటి కోరకు తిండి లేదు అనే భయం ఈనాటి యువతకు ప్రభుత్వం అందిస్తున్న కిలో రూపాయి సన్నబియ్యం,ఉప్పు పప్పు చింతపండు పంచదార సబ్బులు కూడా ప్రభుత్వ రేషన్ షాపులో దొరుకుతాయి. గ్రామంలో ఉన్న జనాభాకంటే కుటుంబ రేషన్ కార్డ్ లు ఎక్కువ గా ఉన్నాయి. యువతకు ఉపాధి కల్పించే పథకాలు రచించకుండా ఉచితంగా ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వ పథకాలు ఉన్నాయి. చిన్నతనంలో నే డ్రగ్స్ కు అలవాటు పడకుండా ,మత్తుపదార్ధాల కు దూరంగా ఉండే కటినంగా వ్యవహరించే చట్టాలు, అరికట్టే వ్యవస్థ ఇప్పుడు ఎంతో అవసరం.అతరహాలో ప్రభుత్వం ఆలోచన చేయకపోతే చెతికి వచ్చి న యువత చేజారిపోతుంది. అటుసమాజానికి ఇటు కుటుంబానికి యువత భారంగా మారేరోజు వస్తుంది. యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వాలు జాగ్రత్త పడాలి, యువత తస్మాత్ జాగ్రత్త

## కోటి మంది మహిళలను కోటేశ్వర్లుగా చేయడమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
### బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో సంక్షేమ పథకాలు
### అమలవుతున్నాయా అని ప్రశ్నించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి
### ఖానాపూర్,కాలూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి మంజూరు పత్రాలు అందజేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 24 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.నిజామాబాద్ డివిజన్ ఒకటి ఖానాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శంకుస్థాపన చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.బుధవారం రోజు ఖానాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని,మహిళల కోసం ఇందిరమ్మఇండ్లు,ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత కరెంటు,సోలార్ ప్లాంట్ లు,డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలను ఇస్తున్నామని,ఇందిరాస్ మహిళా శక్తి ద్వారా రుణాలు ఇచ్చి బస్సులు కొని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని అన్నారు.అలాగే సోలార్ ప్లాంట్ లను పెట్టుకుని విద్యుత్ ను ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలని,ప్రభుత్వమే మహిళలకు డబ్బులు చెల్లిస్తుందని అన్నారు.బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో ఇందిరమ్మ ఇండ్లు,రుణమాఫీ,ఉచిత బస్సు ప్రయాణం,రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు ఇస్తున్నారా అని ప్రజలు బిజెపి వారిని ఒకసారి ప్రశ్నించంచాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు.గత ప్రభుత్వం కేసీఆర్ కట్టిన కాలేశ్వరం మూడు సంవత్సరాలకే కూలిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులన్ని ఇప్పటివరకు ఎటువంటి సమస్య లేకుండా ఉన్నాయని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు.కెసిఆర్ కుటుంబంలో ఆస్తి గొడవలు జరుగుతున్నాయని,ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మద్దని అన్నారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.ఖానాపూర్ గ్రామానికి 12 కోట్ల నిధులను కేటాయించి,రోడ్లు,అంగన్వాడి భవన్,మహిళా భవన్ వంటివి కట్టించామని అన్నారు.ప్రస్తుతం ఖానాపూర్,కాలూర్ గ్రామాలకు కలిపి 86 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి,ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంగోపాల్,పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్,ఖానాపూర్ డివిజన్ అధ్యక్షులు కోర్వ రాజేందర్,మాజీ కార్పొరేటర్ కోర్వ గంగాధర్,ఎ ఏం సి డైరెక్టర్లు బాగా రెడ్డి,రాజలింగం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య,సీనియర్ నాయకులు బాగా రెడ్డి,అగ్గు భోజన్న,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర రక్షమాం

### ఆలయానికి అలనా పాలన కరవు
### ఖాళీ స్థలంలో చిల్లరగాళ్ల చిల్లర చేష్టలు
### అన్యా క్రాంతమవుతున్న విలువైన ఆలయ భూమి
### ఇది నిజాంపేట రామలింగేశ్వర ఆలయ పరిస్థితి

ఖమ్మం, నేటి శుభోదయ ::: మనిషికి దేవుడు రక్ష ఏ కష్టం వచ్చినా మొదట గుర్తొచ్చేది దేవుడే మానసిక ప్రశాంతత కోసం వెళ్ళేది ఆలయానికే అలాంటి దేవుడి గుడి ఆలనా పాలన పట్టించుకునే



నాథుడే కరవయ్యాడు. కోట్లాది రూపాయల విలువచేసే ఆలయ భూమి సైతం పుణ్యక్రాంతమవుతున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయ ఆవరణలో గంజాయి బ్యాచ్ చిల్లర చేష్టలు చుట్టుపక్కల వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ఎండోమెంట్ అధికారులు ఆ వైపుగా కన్నెత్తి చూడకపోవడం భక్తుల ఆగ్రహానికి కారణమవుతోంది.

### గుడికి రక్షకుడు ఎవరు..?

ఖమ్మం నగరంలోని 42వ డివిజన్ నిజాంపేట లో ఉన్న శ్రీ రామలింగేశ్వర, అభయ ఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు. సుమారు 200 ఏళ్ళ పురాతన చరిత్ర కలిగిన ఈ ఆలయానికి రక్షణ లేకుండా పోయింది. దాతలు విరాళంగా ఇచ్చిన సుమారు 2000 గజాల స్థలం నేడు కోట్లాది రూపాయలు విలువ



చేస్తుంది. అయితే ఈ స్థలం ఆక్రమణకు గురవుతోందని స్థానికులు, భక్తులు ఆరోపిస్తున్నారు. నిత్యం స్వామి వారికి ధూప దీప నైవేద్యాలు పెట్టేందుకు సైతం ఖర్చులు వెళ్లని పరిస్థితి నెలకొంది. ఈ ఆలయ అభివృద్ధికి ఎవరు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో గుడి అలనా పాలన పట్టించుకునే వారే లేకుండా పోయారు.

### గంజాయి బ్యాచ్ చిల్లర చేష్టలు

నగరం నడిబొడ్డులో ఉన్న ఈ ఆలయం ఆవరణలో సువిశాలమైన ఖాళీ ప్రదేశం ఉంది. ఆలయ మెయింటెనెన్స్ లేకపోవడంతో ఈ ప్రదేశం పిచ్చి మొక్కలతో నిండి ఉంది. దీంతో గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. రాత్రి వేళల్లో ఎవరూ చూడకుండా ఆవరణంలోకి చొరబడి మద్యం



సేవించడం, గంజాయి తాగడం, చిల్లర వేషాలు వేయడం పరిపాటిగా మారింది. దీనివల్ల స్థానికులు, భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇదేమని ప్రశ్నించే ధైర్యం చేయలేని పరిస్థితి నెలకొంది. ఆలయం చుట్టూ రక్షణ కూడా లేకపోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.

### కన్నెత్తి చూడని దేవాదాయ శాఖ అధికారులు

ఈ ఆలయాన్ని గతంలోనే స్థానికులు ఎండోమెంట్కు అప్పచెప్పారు. అయినప్పటికీ ఆ శాఖ అధికారులు ఇటువైపుగా కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఆదాయం లేదని సాకుతో ఆలయ రక్షణ బాధ్యతలు సైతం వారు విస్మరించారు. ఫలితంగా కోట్లాది రూపాయల విలువ చేసే ఆలయ భూమి సైతం అన్యాక్రాంతమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. గంజాయి బ్యాచ్ వంటి అసాంఘిక శక్తులు



ఆలయ ఖాళీ ప్రదేశంలో తిష్ట వేస్తే వారిని అడ్డుకునే వారు లేకుండా పోయారు. దీనిపై స్థానికులు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారుల తీరు పై మండిపడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ కలగజేసుకొని కోట్లాది రూపాయల విలువచేసే ఆలయ భూమిని రక్షించాలని, ఆ భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని, ఆలయ అభివృద్ధికి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు

### సన్నాహక సమావేశంలో కలెక్టర్ దిశానిర్దేశం
### మోడల్ కొనుగోలు కేంద్రాలను నెలకొల్పాలని అధికారులకు ఆదేశం
### అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరిక




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 24 (నేటి శుభోదయ): ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు,కేంద్రాల నిర్వాహకులు,రైస్ మిల్లర్లు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.2025-2026 వానాకాలం సీజన్ వరి ధాన్యం సేకరణకు



సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలోని కాన్ఫరెన్సు హాల్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ బుధవారం సంబంధిత శాఖల అధికారులతో,ఐకెపీ మహిళా సంఘాల ప్రతినిధులు,రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వచ్చే నెల అక్టోబర్ నెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తేనున్న నేపథ్యంలో,ముందస్తుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులను నష్టపర్చే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అక్రమాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని కలెక్టర్ స్పష్టమైన హెచ్చరికలు చేశారు.జిల్లాలో ఈసారి ఖరీఫ్ సీజన్ లో లక్షా 76 వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు చేశారని,సుమారు 12.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా వేశామన్నారు. ఇందులో సన్న రకం ధాన్యం అత్యధికంగా 11 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటుందని అన్నారు.రైతులు తమ సొంత అవసరాల కోసం,ఇతర ప్రైవేట్ వ్యాపారులకు విక్రయాలు జరిపే ధాన్యాన్ని మినహాయిస్తే,ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు సుమారు 9 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యాన్ని తరలించే అవకాశం ఉన్నట్టు భావిస్తున్నామని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో 663 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సన్న రకం,దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు నెలకొల్పుతామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ధాన్యం దిగుబడులు చేతికందే సమయానికి కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి,పూర్తిస్థాయి మద్దతు ధర పొందేలా విస్తృత అవగాహన కల్పించాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2389,సాధారణ రకానికి రూ. 2369 ధర చెల్లించడం జరుగుతుందన్నారు.మద్దతు ధరతో పాటు సన్నాలకు ప్రభుత్వం బోనస్ అందిస్తోందని గుర్తు చేశారు.ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మోడల్ పోలింగ్ కేంద్రాల తరహాలోనే ఈసారి జిల్లాలో ప్రయోగాత్మకంగా మోడల్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కేంద్రాలలో తాగునీరు,షామియానా,కుర్చీలు వంటి వసతులతో పాటు రైతులను ఆకట్టుకునే విధంగా ప్రత్యేక ఆకర్షణతో కేంద్రాలను అన్ని హంగులతో తీర్చిదిద్దాలని సూచించారు.ప్రతి కేంద్రంలోనూ సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచాలని ,రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం,తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని,ధాన్యం సేకరణ ప్రక్రియ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు,దిగుమతులు వెంటదివెంట జరిగేలా ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని,బాగా ఆరబెట్టిన,శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు.వర్ష సూచనలపై వాతావరణ శాఖ ముందస్తుగానే అందించే సమాచారాన్ని ఈసారి కొనుగోలు కేంద్రాలలో కూడా తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారని,ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు.తద్వారా ధాన్యం వర్షానికి తడిచిపోకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుంటుందని అన్నారు.ధాన్యం సేకరణలో ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి



సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.బిల్లుల చెల్లింపులలో జాప్యానికి తావు లేకుండా ట్యాబ్ ఎంట్రీలు వేగంగా జరగాలని,నిర్ణీత కాల వ్యవదిలోపే రైతుల ఖాతాలలో బిల్లు మొత్తాలు జమ అయ్యేలా చొరవ చుపాలన్నారు.గత సంవత్సరం కంటే ఈసారి మరింత సాఫీగా,సజావుగా ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని,అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణను సజావుగా నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి,డీఆర్డీఓ సాయాగౌడ్,డీఎస్ఓ అరవింద్ రెడ్డి,సివిల్ సప్లయిస్ డీ.ఎం.శ్రీకాంత్ రెడ్డి,డీసీఓ శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగుబాయి,జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావు,రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు,సహకార సంఘాల సీ.ఈ.ఓలు,మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
### ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 24 (నేటి శుభోదయ) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.లక్ష్యసాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జక్రాన్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఎంపీడీఓ,ఎంపీఓ,హౌసింగ్ ఏ.ఈ,గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు.మండలంలోని ఒక్కో గ్రామం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని,వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి,ఎన్ని





ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి తదితర వివరాలను కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న గ్రామ కార్యదర్శులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ,నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ,ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు.ఈ తరహా వైఖరిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని,ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు.మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ,క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు చేసుకున్న వారికే,అర్హతను పరిశీలించి ఇళ్లను మంజూరు చేశామని కలెక్టర్ గుర్తు చేశారు.అలాంటప్పుడు ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించడానికి ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.దసరా పండుగ లోపు అన్ని ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చొరవ చూపాలని అన్నారు.ఆయా నిర్మాణ దశలను బట్టి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలలో బిల్లులు జమ చేస్తున్నామని గుర్తు చేశారు.ఇంటి నిర్మాణానికి సుముఖంగా లేని లబ్దిదారుల నుండి ఇదివరకే లిఖిత పూర్వకంగా లేఖలు తీసుకుని,వారి స్థానంలో అర్హులైన ఇతర లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని,ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.బిల్లుల చెల్లింపులలో సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు లబ్దిదారుల వివరాలు ఆధార్ కార్డు వివరాలతో సరిపోలి ఉన్నాయా అన్నది పరిశీలించుకోవాలని,ఎవైనా తేడాలు ఉంటే ఆధార్ అప్డేషన్ చేయించాలని అన్నారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సాంకేతిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తేగా,అప్పటికప్పుడే కలెక్టర్ రాష్ట్ర హౌసింగ్ ప్రధాన కార్యాలయం అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యలను పరిష్కరింపజేశారు.దసరా పండుగ తరువాత తాను ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై మళ్ళీ సమీక్ష నిర్వహిస్తానని అన్నారు.సమీక్షలో జక్రాన్పల్లి ఎంపీడీఓ సతీష్,ఎంపీఓ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620